ఆజాద్‌కు ఆలీపురం ఖైదీల కానుక —1-వ పేజీ

మదరాసు - ఒరిస్సా సరిహద్దు విచారణ —4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316344

స్వాతంత్ర్యం వచ్చేదాకా దురవస్థ తొలగదు —3-వ పేజీ

బ్రిటన్, అమెరికాలు ఏకం కావాలి —2-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. | Vol 32. | MONDAY. 24th September, 1945. | No. 146. | వెల ఒకఅణా | Founder : K. Nageswara Rao.

"సాధ్యమైతే రాయబారాలు ; అవసరమైతే ప్రత్యక్షపోరాటం"

బొంబాయి తోటాలు

అమెరికన్-లిన్‌లిత్‌గో సంధానం

"వానలు కురియడం వాడ్‌స్పీకరు పనిచేయకపోవడం"

బొంబాయి, సెప్టెంబరు 22: ఆజాద్ బ్రూరోజున కోంతసేపు లేకపోయినందువల్ల సర్దార్ వల్లభభాయిపటేలు ఏ. ఐ. సి. సి. సమావేశానికి అధ్యక్షతవహించినాడు. వానన్న కెలుకురుకు ముందుగానే వానలు కనిపిస్తవి. నిన్నటిదినము జోరుగా వాన కురవడము వాడ్‌స్పీకర్లు పని చేయకపోవడము అమెరికన్ లిన్‌లిత్‌గో ఏకము అయినట్లుగా తోచింది ఈరోజున వాడ్‌స్పీకర్లు పనిచేసినవి. కేవు వాన వ్రాకుండా ఉండేట్లయితే రెండోశత్రువు కూడా హతమయిపోయి నట్లే ఎంచవచ్చును.

ఈనాటి రెండు తీర్మానాలున్నూ పరస్పరా క్రోంతములుగా ఉన్నవి. బహుశః అవి ఇద్దరు మనుష్యులు తయారు చేసి ఉంటారు.

జవాహర్‌లాల్ నెహ్రూ తీర్మానము చదవడానికి అయిదు నిమిషాలు పట్టింది. కృపలానీ తీర్మానము ఎనిమిది నిమిషాల సేపు చదివినాడు.

సర్దార్ పటేలు - మౌలానా ఆజాద్ ఆచార్య నరేంద్రదేవ్ - రాజేంద్రప్రసాద్ యోగక్షేమాలు ఉన్నట్లు ఇదివరకు విన్నాము. కాని కాంగ్రెసు వేదిక వారికి దివ్యమనసుగా పనిచేస్తుందని యిప్పుడు తెలియవచ్చింది.

ఆజాద్ కాంగ్రెసు వేదిక విరాదకురాగానే ఖద్దర్లు జోహార్లు ఇచ్చినారు. చాల కష్టములు తళ తళ నాడినవి. ఇందుకు జిన్నా అభిప్రాయము నిజముగా కనుకోగవలెను.

కృపలానీ విడుదలకాగానే తనకు ఇల్లు లేదనీ ఆఫీసులేదనీ భార్య కనబడలేదనీ గోలపెట్టినాడు. అందులో భార్యాశబ్దానికి ఆయన ఉపయోగించిన హిందూస్థానీ శబ్దము అశ్లీలముగా ఉందని ఒక శబ్దశాస్త్రజ్ఞుడనన్నాడు.

శరత్‌చంద్రబోసు కాంగ్రెసు జయజయధ్వానాలను అందుకొంటున్నాడు. బాటి నన్నిటినీ ఆయన సోదరుడికిన్నీ అందవలెనని అందరి అభిప్రాయమూను.

కాంగ్రెసులో అత్యంత పూజనీయులయినవారు కాంగ్రెసు పార్లమెంటరి బోర్డులో సభ్యులయినారు.

ఎన్నికల ప్రచారము అప్పుడే ఆరంభం అయినట్లుగా వుంది,

కాంగ్రెస్ విధాన స్పష్టీకరణ

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ తీర్మానం

రాయబారాలు కూడదని సభ్యుల సవరణ ప్రతిపాదన

"కాంగ్రెస్ పూర్తివిజయంపొందినా బ్రిటిష్‌వారు తరలిపోవడానికి ఎన్ని నౌకలు కావాల్సివస్తవో తేల్చటానికి రాయబారా అవసరం కాగలదని కృపలానీ.

బొంబాయి, సెప్టెంబరు 22: "సాధ్యమైతే రాయబారాలు, పరిష్కారం; అవసరమైతే సహాయనిరాకరణం, ప్రత్యక్ష పోరాటం. ఇదే మొదటినుంచీ కాంగ్రెస్ విధానము" అంటూ కాంగ్రెస్ కార్యదర్శి కృపలానీ పూనాలో కార్యవర్గం ఆమోదించిన కాంగ్రెస్‌విధాన తీర్మానమును నేడు అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ సమావేశములో ప్రతిపాదించినారు.

చాలామంది సభ్యులు 'రాయబారాలు, పరిష్కారం' అనే మాటలను తీసివేసి కేవలం "సహాయనిరాకరణం, ప్రత్యక్ష పోరాటం, ఇదే కాంగ్రెస్‌విధానం"గా ప్రకటించాలని సూచించినారు

కృపలానీ కార్యవర్గ తీర్మానం సరిదైనదే నంటూ గత ఆరవై సంవత్సరాలుగా కాంగ్రెస్ అనుసరించిన విధానమే ఈ తీర్మానములో స్పష్టీకరింపబడిందన్నారు. పోరాటం ముగిసి కాంగ్రెస్ విజయం పొందినప్పటికీ రాయబారాలలో అవసరం, ఉంటుందని చెప్పినారు. "పూర్తి ఆయుధబలం ఉన్న దేశాలుకూడా అవసరం అయినప్పుడు రాయబారాలు జరుపుకుంటూనే ఉన్నవి. సహాయనిరాకరణం ద్వారా పూర్తి విజయాన్ని పొందినా రాయబారాలు అవసరం కాక తప్పదు. ఉదాహరణకు చెపుతాను. బ్రిటిష్ వారందరూ ఇల్లు తేడుకోవడానికి ఎన్ని నౌకలు కావాల్సి వస్తవి అనేది రాయబారాల ద్వారానే తెల్సుకోవలసి వస్తుందిగదా:

కృపలానీ హిందుస్థానీలో పూనాతీర్మానాన్ని వివరించిచెప్పినారు. "ఫాసిజం, నాజీజంలను ప్రతిఘటించడానికి 1942లో కాంగ్రెస్ సహాయం చేస్తానంటే ప్రభుత్వం నిరాకరించింది. ప్రభుత్వం తొందరపడి నాయకులను నిర్బంధించి ఊండకపోతే దౌర్జన్యసన్నివేశాలంటూ ఏమీ జరిగేవి కావు. అయినా యుద్ధంఅని ప్రపంచాన్నంతా రక్తప్రవాహంలోకి మునిచిన వారికి భారతదేశంలో దౌర్జన్యాన్ని ఆక్షేపించేందుకు ఏమి హక్కుఉంది? భారత స్వాతంత్ర్యాన్ని సంపాదించడానికి అహింసే రాజబాటఅనీ, దగ్గరదారిఅనీ నా కుటుకు నాకు నమ్మకంకలిగింది." అని కృపలానీ ప్రకటించినారు.

తరువాత సిన్లాసభ ఏర్పాటునుగురించీ, సిన్లాసభ కార్యవిధానమునుగురించి వైఫల్యకారణములగురించీ దీర్ఘంగా ఉపన్యసించినారు.

రాజప్రతినిధి గావించిన తాజా ప్రతి

2 వ పేజీచూడుడు

భారత సమస్యా పరిష్కారము

త్వరలో జరుగునని సర్ స్టాఫర్డ్‌క్రిప్సు ఆశ

లాహోరు, సెప్టెంబరు 22: సప్రసిద్ధ ఆహ్రార్ నాయకులు మౌలానా హబీబుల్ రహమాన్ గారికి సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు లేఖవ్రాయుచు భారత సమస్య త్వరలో పరిష్కారమగునని ఆశ వెలిబుచ్చుచున్నారు. మీరు మరల స్వేచ్ఛ వహించినందు కెంతయు సంతసించుచున్నాను. ఆనతి కాలములో మనము భారతసమస్యా పరిష్కారమునకు తోడ్పడగలమని ఆశించుచున్నాను' అని లేఖలో సర్ స్టాఫర్డ్‌గారు వెల్పుచున్నారు. (ఆ. ప్రె.)

'అస్పష్టంగాను, అనంగీకారంగాను, అసంతృప్తికరంగానూ ఉన్నవి'

బ్రిటిష్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ తీర్మానం

బొంబై, సెప్టెంబరు 22: వేవెల్ బ్రాడ్‌కాస్టుద్వారా భారతదేశానికి అందచేసిన ప్రతిపాదనలపై ఇవాళ ఉదయం కాంగ్రెసు కార్యసంఘం ఈ విధంగా తీర్మానించింది:

"భారతదేశంలో బ్రిటిషువారు చెయ్యబోయేదాన్నిగూర్చి వేవెల్, అట్లీగారలు బ్రాడ్‌కాస్టుద్వారా అందచేసిన ప్రతిపాదనలను అ. భా. కాం. సంఘంవారు జాగ్రత్తగా పరిశీలించారు. 1942 మార్చిలో కాంగ్రెసు తిరస్కరించిన క్రిప్సు ప్రతిపాదనలనే అప్రధానమైన సవరణలతో ఈ ప్రతిపాదనలుపునరుద్ఘాటన చేయుచున్నవి. యుద్ధాంతముగాని, బ్రిటనులోని ప్రభుత్వ మార్పుగాని బ్రిటిషు భారతదేశముఎడ అనుసరించుచున్న ప్రఖరిలో నిజమైన మార్పు ఎంతమాత్రము తెచ్చినట్లు కనిపించదు. ప్రతి పురోగమన కార్యమును నిరోధించుట నూత్నసమస్యల కల్పించి, కొత్త క్లిష్టతలను ఏర్పరచుటగానే వారి విధానము ఉన్నది. ఈ బ్రాడ్‌కాస్టులలో భారత స్వరాజ్యమునుగూర్చి ఎట్టి ప్రస్తావన లేకపోవుట గమనార్హము. కాంగ్రెసు దేశ స్వాతంత్ర్యానికి తగ్గించి ఏమిచ్చినా పుచ్చుకోడు ఇప్పుడు గావింపబడిన ప్రతిపాదనలు అస్పష్టముగను, అసంతృప్తికరముగను, అనంగీకారముగను ఉన్నవని అ. భా. కాం. సంఘమువారు అభిప్రాయపడుచున్నారు.

ఎన్నికలు: ప్రభుత్వవైఖరి ఖండన

ఎన్నికలనుగూర్చి ఈ క్రింది తీర్మానం చేశారు. కేంద్రరాష్ట్ర శాసనసభలకు ఎన్నికలుజరుపనున్నామను ప్రభుత్వంవారి ప్రకటన అనుమానాస్పద చరిత్రమైయున్నది. కొన్నిరాష్ట్రములలో ఆకస్మికముగ శాసనసభల రద్దుచేయుట చూచిన, ఎన్నికల పూర్వము ఎట్టి ప్రజాప్రభుత్వము రాకుండవారు శత్రుత్వము పూనినట్లున్నది. అచ్చ ఎంతమాత్రము సమర్థనీయముగాదు. కేంద్ర శాసనసభ ఇంకా 1919 చట్టమును ఆధారమును చేసుకొనియే ఉన్నది. 100 కి ఒక్కనికైనా ఓటు అధికారము లేకుండా ఎన్నుకొన్న ఈ నిర్వీర్య, ప్రజాస్వామ్య విరుద్ధ కేంద్రశాసనసభను ఇంకనూ ఉంచుట భారత స్వరాజ్యసందర్భములో ఎంతమాత్రమూ న్యాయముగాదు.

కేంద్ర శాసనసభకు ఎన్నికలు జరుగవలెనంటే ఓటర్ల పట్టీలను మార్చవలెను. ఇంకను ఆలస్యమైనను ఫరవాలేదు. వాగ్దానములు చేయుచున్నను కేంద్ర రాష్ట్ర శాసనసభల ఓటర్ల జాబితాలను యుక్తముగా సవరించుటలేదు.

కాంగ్రెసు సోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, కిసాను సంస్థలపై ఇంకను నిషేధము అమలునందున్నప్పుడు, విచారణ లేకయే వేనకువేలు నిర్బంధమున మ్రగ్గుచున్నతరియు, రాజకీయ చర్యలకు శిక్షలు పడి కారాగారములందు కొందరు బాధింపబడుచున్నప్పుడు, ముందు అనుమతి తీసుకొననిదే సభలు జరుపరాదని నిషేధములు ఇంకనూ కొన్ని చోట్ల ఉపసంహరించుకోనప్పుడును, రాజకీయ నేరములకు శిక్షపడినవారను నెపమున ఎన్నికలకు పనికిరాదను నిషేధములు చాలమందికి ఇంకనూ అనువర్తించుచున్నప్పుడునూ నేర్వచ్ఛాయుతమైన సబబైన ఎన్నికలు జరుపుట ఎంతమాత్రము సాధ్యముగాదు.

దేశములో ఇప్పుడు వ్యాపించియున్న దుర్వృత్తికి, ఆహారవస్త్ర సమస్యలు దుష్కరమగుటకు, వంగతోమ విషాదాంతమునకు, ప్రస్తుతము భారతదేశము నేలుచున్న ప్రభుత్వమే బాధ్యురాలన్న విషయము జగద్విదితమే. ఎన్నికలు పూర్తి అయ్యేవరకూ, ఆ సగా మౌలాంమాసాల పర్యంతమూ, లంచగొండి పరిపాలన, దుష్పరిపాలన, సాగుచుండవలసినదేనని చెప్పుచున్నారు. ఈ సందర్భములో వచ్చిన బ్రిటిషు ప్రభుత్వ ప్రతిపాదనలను చూచిన సాధ్యమైనంతవరకూ అన్నివిధాలా బ్రిటిషు ప్రభుత్వము భారతదేశముపై తన అధికారమును వదులుకొనుటకు ఎంతమాత్రము ఇచ్ఛగించుటలేదని బాగా స్పష్టముగాగలదు.

పైన తెలిపిన కష్టము లన్నిటికి కాంగ్రెసు లోనగుచుండియు, వంటనే అధికారమును భారతీయుల పరము చేయవలెనని ప్రజాభీష్టమును ప్రదర్శించుటకు వచ్చే ఎన్నికలలో పోటీచేయుటకు అ. భా. కాంగ్రెసు సంఘమువారు తీర్మానించుచూ ఇంకను తగినచర్యలను కార్యసంఘమువారు గైకొన గోరుచున్నారు. ఈ ప్రధాన, అత్యావశ్యక సమస్యపై కాంగ్రెసు పిలుపును ప్రజలు అందుకొందురని విశ్వాసము కమిటీవారికి ఉన్నది. అంతేగాదు, గతవత్సరములు ఇచ్చిన బలముతోనూ వాగ్దానములతోనూ, స్వరాజ్యప్రాప్తిపదికగా వుంచుకొనని పక్షంలో, సహజమానవ ప్రతిభను కాపాడవలసినపక్షంలో, ఈ ప్రపంచాంబాంబు ప్రపంచ నాగరికతావినాశనానికే దోహదం చేయవచ్చు.

ప్రపంచ యుద్ధం సమాప్తమై నప్పటికీ, వలసరాజ్యాలకు, అస్వాతంత్ర్య దేశాలకు స్వాతంత్ర్యం లభించకపోయినట్లే. అన్యరాజ్యాలపై అధికార ప్రాబల్యాన్ని స్థాపించుకోడానికి సామ్రాజ్య వాద దేశాలు తిరిగి నాటకాన్నే ఆడుతున్నవి.

ఆగస్టు తీర్మానంలో పొందుపరచిన జాతీయ, అంతర్జాతీయ లక్షణాలనే, ఏ. ఐ. సి. సి. ఈ నాడు పునరుద్ఘాటిస్తున్నది.

ప్రపంచ స్థిరశాంతికి భారత స్వాతంత్ర్యము ముఖ్యావసరమనీ, వివిధ ఆసియా ఖండ రాజ్యాల స్వాతంత్ర్యానికీ, ఇతర అస్వతంత్ర దేశాలకూ భారత స్వాతంత్ర్యమే ప్రాతిపదిక కావాలనే ఏ. ఐ. సి. సి. విశ్వాసం. భారతదేశ స్వాతంత్ర్యాన్ని బ్రిటను అసందిగ్ధంగా గుర్తించాలి. మిత్రరాజ్యాలతో సమానమైన హోదా భారత జాతికి పుండాలి. మిగతా దేశాలతో సమాన ప్రతిపత్తితో భారతదేశం సహకారం జరిపి, ప్రపంచ శాంతి స్వాతంత్ర్య వ్యవస్థను స్థాపించడంలో సహాయపడడానికి అవకాశం ఇవ్వాలి."

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పండిట్ నెహ్రూ, గత మూడేళ్ళ సంఘటనలవల్ల భారత స్వాతంత్ర్య చరిత్రలో అనేకఘ

2 వ పేజీ చూడుడు

భారతదేశస్వాతంత్ర్యసాధనే కాంగ్రెస్ సంస్థ స్థిరసంకల్పం

ఆగస్టుసంఘటనలపై తీర్మానప్రతిపాదన:

ఏ. ఐ. సి. సి. లో నెహ్రూ ప్రసంగం

"క్విట్ ఇండియా"ను "క్విట్ ఆసియా"గా మార్చాలని పటేల్‌గర్జన

బొంబై, సెప్టెంబరు 22: వుండివుండి ఈ ఉదయమంతా వర్షపు జల్లుపడుతూనే వున్నది. అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభాస్థలికి నాయకులు వస్తున్నసమయంలోనే, పెద్దవాన కురిసింది. మొత్తంమీద వానకారణంగా ప్రజల ఉత్సాహంకొంత తగ్గినట్లే కనబడింది. సమావేశం మొదటిరోజున వచ్చినంతమంది ప్రేక్షకులు ఈ రోజు కనబడలేదు. గ్యాలరీలు అంతగా కిక్కిరిసి పోలేదు. వాతావరణ పరిస్థితి ప్రతికూలంగా వున్నప్పటికీ జనం వస్తూనే వున్నారు.

సరిగా రెండుగంటలు కొట్టగానే మౌలానా ఆజాద్ సభాకార్యక్రమాన్ని ప్రారంభించాడు. సభాకార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగేటట్లు చేయవలసిందని రాష్ట్రపతి అందరికీ విజ్ఞప్తిచేశాడు.

నెహ్రూ తీర్మానం

పండిట్ నెహ్రూ అంతట ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించాడు:

"అఖిలభారత కాంగ్రెసుకమిటీ గత సమావేశం జరిగి మూడేళ్ళపైచిలుకు అయింది. తిరిగి ఇప్పుడు సమావేశమైంది. బ్రిటిషుప్రభుత్వం బుద్ధిపూర్వకంగా ఈ సంస్థను అణగదొక్కాలని చూసింది. బ్రిటిషుప్రభుత్వంవారి భయంకర బలప్రయోగాన్ని ధైర్యస్థయిర్యాలతో ఎదుర్కొని నిలబడినందుకు ఏ. ఐ. సి. సి. భారతజాతికి తన అభినందనను అందజేస్తున్నది. గత మూడుసంవత్సరాలనుంచీ సాగిన సైనిక, పోలీసు, ఆర్డినెన్సుల పరిపాలనలో నానావస్థలకూ గురిఅయిన ప్రజలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలుపుతున్నది. కాంగ్రెసు సంప్రదాయసిద్ధంగా అనుసరిస్తున్న శాంతియుత, అహింసాత్మక విధానాన్ని ప్రజలుకొన్నిచోట్ల విస్మరించి అందుకు భిన్నంగా ప్రవర్తించినందుకు ఈ కమిటీ విచారపడుతున్నది; కాని, ప్రభుత్వం దేశమంతటా ప్రముఖనాయకులందరినీ ఒక్కుమ్మడిగా, హఠాత్తుగా అరెస్టుచేసి ప్రజలను ఆగ్రహపరవశులను చేసిందనీ, శాంతియుత ప్రజాప్రదర్శనలపై ఘనబలాన్ని ప్రయోగించి నిరంకుశ దండన విధానాన్ని అమలుజరిపిందనీ, ఈ కమిటీ తెలుసుకున్నది. గంగపెద్రి ఎత్తిన ప్రజలు విదేశీ సామ్రాజ్య ప్రభుత్వ ఆయుధబలాన్ని ప్రతిఘటించడానికి యెక్కడివారు అక్కడ నెదురుతిరిగారు. ఈ సామ్రాజ్య ప్రభుత్వంప్రజల స్వాతంత్ర్యోత్సాహాన్నీ, స్వాతంత్ర్యాన్ని సాధించాలనే ప్రగాఢకాంక్షను అణగదొక్కాలనీ ప్రయత్నించింది. ప్రపంచ స్వాతంత్ర్య స్థాపన విషయంలో భారతదేశంకూడా సంపూర్ణ సహకారం చేయడానికి వీలైన పరిస్థితులు కలిగించవలసిందని 1942 ఆగస్టు 8 వ తేదీన ఏ. ఐ.సి.సి. తీర్మానం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆ విజ్ఞప్తిని ప్రభుత్వం తోసిరాజన్నది. రాయబారం ద్వారా భారతదేశ సమస్య పరిష్కరించుకుందామని పైతం కాంగ్రెసు సూచనచేసింది. భారతదేశప్రజలపై ప్రభుత్వం పెద్దపెట్టున ముట్టడిజరిపి తద్వారా ఆ సూచనకు సమాధానం చెప్పింది. ఇంతేకాదు; నూరులుగా ఒకదేశంపై శత్రుదేశం దండయాత్ర జరిపితే ఎట్టిపరిస్థితులు ఏర్పడుతవో అట్టి పరిస్థితులనే ప్రభుత్వం నిరాయుధ ప్రజలమీద సృష్టించింది. మూడు సంవత్సరాల భయంకర పరిస్థితి కారణంగా దేశంలో మృత్యుప్రాయ సంక్షోభం, సరకుబొగ్గులు సంభవించినవి. నివార్యమైన వరుడే సృష్టించిన ఘోర తొమ్మిదిమంది ప్రజలను పొట్టన పెట్టుకున్నది. లంచగొండితనమూ, అసామర్థ్యము ప్రధాన లక్షణాలుగా గల ప్రభుత్వం భారత సమస్యలను ఏ మాత్రం పక్కకు తొలగించలేకపోయింది.

ప్రభుత్వం ఎంతటి దౌర్జన్య విధానాన్ని దారుణ నీతిని అనుసరించి నప్పటికీ, ఎదుర్కొన గలమనే ధైర్యాన్ని భారతదేశ ప్రజలు ఈ మూడేళ్లలోనూ ప్రదర్శించగలిగారు. విదేశ పరిపాలనను అంత మొందించి, తమ స్వాతంత్ర్యాన్ని తాము సాధించ గలమనే ప్రజా సంకల్పం వజ్రతుల్యంగా మారిపోయింది.

ప్రపంచ యుద్ధం సమాప్తమైంది. కాని, దాని దీర్ఘ విషాద చ్ఛాయల చీకట్లు ఇంకా ప్రపంచాన్ని వదలలేదు. భవిష్యత్ యుద్ధావకాశాలను సైతం లోకం గమనించక పోవడంలేదు.

ఏటంబాంబు అనే నూత్న ఆయుధం వెలసింది; దీని ఘోర విధ్వంసకశక్తి ప్రస్తుత ప్రపంచ ఆర్థిక, రాజకీయ, ఆధ్యాత్మిక వ్యవస్థలో గల అవినీతిని, ఆత్మధ్వంసక లక్షణాన్ని ఒకకొలికికి తెచ్చింది. స్వార్థ సామ్రాజ్య లక్షణాలను వదలివేసి, వివిధ స్వతంత్రరాజ్యాల శాంతిప్రద సహకారాన్నే ప్రాతిపదికగా వుంచుకొనని పక్షంలో, సహజమానవ ప్రతిభను కాపాడవలసినపక్షంలో, ఈ ప్రపంచాంబాంబు ప్రపంచ నాగరికతావినాశనానికే దోహదం చేయవచ్చు.

ప్రపంచ యుద్ధం సమాప్తమైనప్పటికీ, వలసరాజ్యాలకు, అస్వాతంత్ర్య దేశాలకు స్వాతంత్ర్యం లభించకపోలేదు. అన్యరాజ్యాలపై అధికార ప్రాబల్యాన్ని స్థాపించుకోడానికి సామ్రాజ్య వాద దేశాలు తిరిగి నాటకాన్నే ఆడుతున్నవి.

ఆగస్టు తీర్మానంలో పొందుపరచిన జాతీయ, అంతర్జాతీయ లక్షణాలనే, ఏ. ఐ. సి. సి. ఈ నాడు పునరుద్ఘాటిస్తున్నది.

ప్రపంచ స్థిరశాంతికి భారత స్వాతంత్ర్యము ముఖ్యావసరమనీ, వివిధ ఆసియా ఖండ రాజ్యాల స్వాతంత్ర్యానికీ, ఇతర అస్వతంత్ర దేశాలకూ భారత స్వాతంత్ర్యమే ప్రాతిపదిక కావాలనే ఏ. ఐ. సి. సి. విశ్వాసం. భారతదేశ స్వాతంత్ర్యాన్ని బ్రిటను అసందిగ్ధంగా గుర్తించాలి. మిత్రరాజ్యాలతో సమానమైన హోదా భారత జాతికి పుండాలి. మిగతా దేశాలతో సమాన ప్రతిపత్తితో భారతదేశం సహకారం జరిపి, ప్రపంచ శాంతి స్వాతంత్ర్య వ్యవస్థను స్థాపించడంలో సహాయపడడానికి అవకాశం ఇవ్వాలి."

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పండిట్ నెహ్రూ, గత మూడేళ్ళ సంఘటనలవల్ల భారత స్వాతంత్ర్య చరిత్రలో అనేకఘ

2 వ పేజీ చూడుడు

ఆజాద్‌కు ఆలీపురంఖైదీల కానుక

అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ సభలో ఆచార్యరంగా సమర్పించారు

మరొకపోరాటమునకు కాంగ్రెస్ సంసిద్ధత

(మా ప్రత్యేక విలేఖరి)

బొంబాయి, సెప్టెంబరు 22: నేడు ఏ. ఐ. సి. సి. సభలో గావింపబడిన గంభీరోపన్యాసములను విన్నప్పుడు మూడు సంవత్సరముల భయంకరత్వము, నిర్బంధ విధానము భారత జాతీయ మహాసభవారి ఉత్సాహాతిశయమును ఆర్పజాలక పోయెననియు మరియొక స్వాతంత్ర్య పోరాటమునకు కాంగ్రెస్ సిద్ధముగా నుండుననియు అభిప్రాయపేర్పడెను. రోజంతయు వానకురియుచున్నను లక్ష్యము చేయక జనులు అసంఖ్యాకులుగా పందిరిక్రద్ద గుమిగూడిరి. అద్భుతస్ఫుట పందిరి కురియుచుండెను. ధరిమి చిత చిత లాడుచుండెను. ఐనప్పటికి జనసమూహము, భారతదేశములో ఒక్క కాంగ్రెసువారులు మాత్రమే ప్రదర్శింపగలము నిగ్రహములను ప్రదర్శించిరి. మొత్తముమీద నేడు మైక్రోఫోను బాగుగానే పనిచేసెను. ఉపన్యాసకులహాస్యోక్తులకును, ఛలోక్తులకును, చురుకుల వంటి వ్యంగ్యభాషణమునకును యెవ్వరును కినియలేదు. వానిని మంచి హాసముతో స్వీకరించిరి. 1942 సంవత్సరం ఆగస్టుమాసములో కనబడినంత ఉత్సాహము యిప్పుడు కనబడలేదనుటనిజమే. కాని యిందుకు కారణము లేకపోలేదు. అస్పష్టమైనమన పోరాటమునకు సన్నాహములు గావించుచుంటిమి. ఇప్పుడు క్రమపద్ధతిని పనికొరకు మరలుచున్నాము. మరియొకరంగములోను, మరియొక శక్తిలోను రుచిరిపై దాడిగావింపవలసి కొత్త పాచరములను చేపట్టవలసియున్నాము. ఆతురు ఉపన్యాసములు అత్యంత గంభీరమైనవిగాను ఉపయోగకరమైనవిగాను పరిణమించెను. పరిణామప్రదేవు, సంపూర్ణానంద్, మరుద్దేవ్ మహాశయులు లుపన్యసించుచున్నప్పుడు తదన్యముగా నెట్లుండును? శ్రీ నరేంద్రదేవుగారు తనసహజ గంభీర వాగ్గుంభనలచే సభవారి ఉత్సాహము నిమిషిండజేసిరి. హిందీకవియగు, పత్రికారచయితయగు బాలకృష్ణశర్మగారు సంక్షుభితులను ప్రశంసించెను. బోసుగారిదిగ్భ్రాంతియువుకు మాత్రమేగాక అమృతత్వము నకుగూడ ఆయన భగవంతుని ప్రార్థించెను;

నెహ్రూరాజధానియందలి ఆలిపురం నివాసులలో యింకను యిబ్బందుల నొందుచున్న రాజకీయ ఖైదీలు వదకిన గూలు నందును రంగారావు అగ్రతీర్మానిని మెచ్చుకుంటూ సభను అత్యంతము రంజింపజేసిరి. 1942 సంవత్సరము ఆగస్టులో మన ప్రజలు చేసిన పనులు మహానాయకుల ప్రశంసకు పాత్రమైనందుకు రంగారావు అత్యంతము సంతసించిరి.

మహావీర త్యాగిగారు తీర్మానమును ప్రతిఘటించుచు రాష్ట్రపతి కాంగ్రెసు సంస్థకును, సంప్రదాయమునకు అనుగుణమను భావమును ఖండించిరి. ఇరువురుగూడ ఈ ఘోరణిలోనే ఉపన్యసించిరి. ఈ ఉపన్యాసములన్నిటిలోను సంపూర్ణానందగారి ఉపన్యాసమైనదిగా నుండెను.

చేనేత వస్త్రాల కంట్రోలు

ఇండియా ప్రభుత్వం యిచ్ఛగించదు

ఢిల్లీ, సెప్టెంబరు 22: ఇండియా ప్రభుత్వంవారు, చేనేత వస్త్రాల కంట్రోలుకి విరుద్ధంగా నిర్ణయించినట్లు తెలియవస్తున్నది.

ఇండియాను వస్త్రాల జనుము ఎక్కువయి, ఎనుము తక్కువయ్యనట్లయితే, దేశరక్షణకాలకు గిరాకీ తక్కువయ్యుండవచ్చును, యిట్లు నిర్ణయించినది నెహ్రూ చున్నది. (ప్రె.)

ప్రపంచసౌఖ్యానికి అమెరికా బ్రిటన్‌లు ఏకముకావాలి

అమెరికా వాణిజ్యశాఖ కార్యదర్శి ప్రకటనము

బ్రిటన్-అమెరికా ఆర్థిక ఒడంబడిక సంభాషణలు

వాషింగ్టన్, సెప్టెంబరు 21: ఆంగ్లో అమెరికన్ ఆర్థిక ఒడంబడిక కుదరడానికి ఇంకా కొన్నిమాసాలు పడుతుంది. ఈ లోపలసంయుక్తరాష్ట్రాలలో బ్రిటిషువారి కొనుగోళ్లను నూటికి యాభైవంతులు తగ్గించడానికి బ్రిటిషు అధికారులు ఆలోచనలు చేస్తున్నారు.

లార్డు హాలిఫాక్సు, కీన్సుప్రభృతులు సాగిస్తున్న రాయబారాలవల్ల హఠాత్తుగా యీ తగ్గింపుకు బ్రిటిషువారు పూనుకోలేదు. ఆ రాయబారాలు మెల్లగా సాగుతున్నవి. ఒడంబడిక కుదురుతుంది. ఇందుకు కొంత కాలయాపనము అవుతుంది. ఈ లోపల ఈ తగ్గింపులు అవసరమని నిశ్చయించడము అయింది.

ఇప్పుడు అమెరికానుంచి దిగుమతి అయ్యే ప్రధాన వస్తువులన్నిటికీ బ్రిటిషువారు రొక్కము యివ్వవలసి ఉన్నప్పటికిన్నీ మామూలు అరువుగా యివ్వడము అవుతుంది. ముప్పయి సంవత్సరాలమీద రొక్కము చెల్లించే పద్ధతిన ఆయావస్తువులను బ్రిటిషువారికి అమెరికావారు విక్రయించడానికి ఒడంబడి కుదురుతుందనిన్నీ ఆ రుణానికి బ్రిటిషువారు నూటికి 2½ చొప్పున వడ్డీ చెల్లించవలసి ఉంటుందనిన్నీ అనుకొంటున్నారు.

రెండుదేశాలకున్నూ బహుకాలమువరకూ అమలులో ఉండే ఒడంబడిక కుదరడానికి కొంతకాలము పట్టవచ్చును. అట్లా అయినప్పటికిన్నీ ఇప్పుడు సాగే రాయబారాలకు ఆ ఒడంబడికకు అంతరాయములు కావనిగట్టిగానమ్ముతున్నారు. బ్రిటిషువారి డాలరు పరపతి యిప్పటికే చెల్లాచెదరుగా ఉంది. అందువల్ల యెక్కువయిబ్బంది అవుతుంది. కాబట్టి బ్రిటిషు అధికారులు జాలీయావసరాలను అతిజాగ్రత్తగా పరిశీలిస్తూ ఉన్నారు. ప్రతి పెన్నీయున్నూ లెక్క వేస్తున్నారు.

ఇందులో తోసివేయ దలచుకొన్న కొనుగోలు అయిటములో మొట్టమొదటిది పుగాకు. యుద్ధసమయములో సాలీనా పొగాకు కొనుగోలు 300 మిలియన్ డాలర్లు అనగా 97 కోట్ల యాభైలక్షల రూపాయలు. ఇదంతా బ్రిటిషువారు అమెరికా వారిదగ్గిర కొనుక్కొంటూ వచ్చినారు. ఇంతమొత్తమూ రొక్కము చెల్లించే కొనుక్కొన్నారు.

పత్తి దిగుమతులు

అమెరికానుంచి దిగుమతి అయ్యేపత్తి దిగుమతులనున్నూ బ్రిటిషువారు పూర్తిగా తగ్గించివేయదలచుకొన్నారు. ఇతర దేశాలలో పత్తిని కొనుక్కోదలచుకొన్నారు. ఆహారపదార్థాలలో ప్రతి అయిటమునూ బ్రిటిషువారు దిగుమతి చేసుకొంటారు. అయితే అరువుకవులు పద్ధతిన తెప్పించుకొన్నప్రతి అయిటమునూతగ్గించ నిశ్చయించుకొన్నారు. మొదటస్వల్పవాయిదాఒడంబడిక అనుకూలమయిన షరతులతో కుదురుతుందని ఇక్కడ బ్రిటిషు అధికారులు అనుకొన్నారు. అట్లాజరగనిదువల్ల బ్రిటిషువారికి యిబ్బంది అవుతుందనేదివాస్తవమే. అయితే అందువల్ల యిక్కడ అమెరికాలోనున్నూ ముఖ్యముగా పత్తి పొగాకు పరిశ్రమలకున్నూ యిబ్బందిరాక తప్పదు అని పరిశోధకులు అంటున్నారు. అమెరికావారు తయారుచేసే వస్తువులను బ్రిటిక్ ఎక్కువగా వాడుకొంటూ ఉండేది. యుద్ధసమయములో కేవలము అమెరికా మీదనే ఆధారపడ్డది. ఇప్పుడు ఆయా వస్తువుల కొనుగోలును చాల బ్రిటిక్ తగ్గింపుచేసినట్లయితే అమెరికాకు దెబ్బతగులుతుంది.

ఇందువల్ల యూరపుకున్నూ యిబ్బంది రాకతప్పదు. ఏమంటే యూరపియన్ దేశాలకున్నూ మధ్యధరా సముద్రప్రాంత దేశాలకున్నూ బ్రిటిక్ డి. దినము (అనగా 6 వ జూన్ 44) లగాయతూ ఈ సంవత్సరము జూన్ మాసాంతమువరకున్నూ 18 లక్షల 75 వేల టన్నుల ఆహారపదార్థాలను సరఫరాచేసింది. ఇదంతా బ్రిటిక్ తన స్వంత స్టాకులోనుంచి సరఫరాచేసింది. ఇక యీ సరఫరాలు బ్రిటిక్ చేయదు. కాబట్టి మిత్రరాజ్యాల లోకోద్ధరణ సంఘమువారు కానీ మరొకరు కానీ యీ పనికి పూనుకోవలసి వస్తుంది.

కిందటి రాత్రి ఈ విషయమై అమెరికా సంయుక్తరాష్ట్రాల వాణిజ్య కార్యదర్శి హెన్రీ వాలెస్ పత్రికాలేఖరుల సమావేశములో ఉపన్యసిస్తూ యావత్తు ప్రపంచ సౌఖ్యాన్నికిన్నీ అమెరికా బ్రిటిషుదేశాలవారి రుధియలున్నూ అతి సన్నిహితముగా సంయుక్తముగా ఉండడము అవసరము అనిన్నీ సంయుక్తరాష్ట్రాల సౌఖ్యమున్నూ బ్రిటిక్ సౌఖ్యమున్నూ ప్రపంచ సౌఖ్యానికి మూలాధారము అనిన్నీ చెప్పినాడు.

ఆర్థిక సంప్రదింపుల మందగమనం

వాషింగ్టన్, సెప్టెంబరు 21: ఆంగ్లో అమెరికన్ ఆర్థిక ఒడంబడికకు, ఆయా ఆర్థిక విషయాలను పరిశీలించడములోనే కాలయాపనము అయిపోతూ ఉందని తెలుస్తూఉంది.

బ్రిటిషు ఆర్థిక సమస్యలు పరిష్కారము అయ్యేటందుకు ఒక నిశ్చయమునకు రావడానికి రెండుమూడువారాలు పట్టవచ్చును.

వాణిజ్యాన్ని గురించి అరువు కవులు విషయాలను గురించి చర్చిస్తారు. అందువల్ల ఆయా ఉపసంఘాలవారు దాఖలు చేయవలసిన అంకెలను గురించి చూడడములో కాలహరణము అయిపోతూఉంది.

ఆర్థిక సాయముచేయడానికి ఒప్పుకోక పూర్వమే బ్రిటిషువారు ఏ ఏ వాణిజ్య సంబంధమయిన కంట్రోలు పెడుతారో అమెరికావారు గమనించదలచినన్నీ ఒడంబడిక ఆవశ్యకపుపుతున్నదని కొందరి అభిప్రాయము.

అరువుకవులు విషయమై చాలా న్యాయముగా చర్చజరిగిందని తెలుస్తూఉంది. ఈ బాపతువి అయినప్పటికిన్నీ యుద్ధసమయములో అమెరికావారు సరఫరాచేసిన దాంట్లో సగముమాత్రమే కావలసిఉన్నట్లు తెలుస్తూఉంది.

హెచ్చుబేరపు శిక్ష

బెజవాడ, సెప్టెంబరు 20: చేగడిదూరు రు 64 కు అమ్మవలసినది రు 165 కు అమ్మి నష్టము రసీదునివ్వ నిరాకరించినందు కని ప్రాథమికరీతిని ఆర్డినెన్సు ప్రకారం బెజవాడ సబ్ డివిజనల్ మేజస్ట్రేటు నిన్న నూతన స్థానిక గడియారపు వర్తకునికి ఒకవేల విధించారు.

కాంగ్రెస్‌విధానం

(1 వ పేజీ తరువాయి)

సాదనల గురించి మాట్లాడుతూ ఆ ప్రతిపాదనలవల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తుందని ఎవరయినా అభిప్రాయపడితే అట్టివారు తమ్ము తామే మోసంచేసుకొంటూ ఇతరులను కూడా మోసం చేస్తున్నారని హెచ్చరించినారు.

"కాంగ్రెస్ ముందుకుపోవాలి. అన్ని శాఖలను సంఘటితపరచాలి. పదవులకొరకు గాక, స్వాతంత్ర్యోద్యమమును నుంచుకు సాగించడానికే శాసనసభలను మనం ప్రవేశించాలి. మన స్వాతంత్ర్యాన్ని పొందడానికి మనం ఆటంబాంబులను ఉపయోగింప నవసరంలేదు. గాంధీజీ నాయకత్వం ద్వారా మనం తప్పకుండా స్వాతంత్ర్యాన్ని పొందుతాం." అని కృపలానీగారు తమ ఉపన్యాసాన్ని ముగించినారు.

బాబు రాజేంద్రప్రసాద్ తీర్మానాన్ని బలపరుస్తు భారతీయుల గమ్యస్థానం- సంపూర్ణ స్వాతంత్ర్యం- ఇంకా చాలా దూరాన ఉందని చెప్పినారు. అధికారమును భారతీయులపరం చేయడానికి ప్రభుత్వం ఇంకా ఇష్టపడుటలేదన్నారు. "ఇంకా వేలకొలది సేవకులు కారాగారాల్లో మ్రగ్గుతూఉన్నారు. విచారణ జరుపక వందలమందిని నిర్బంధంలో వుంచినారు. కొందర్ని అరవై సంవత్సరాల కారాగార శిక్షవిధించినారు. వారున్నూ జెయిళ్లలో ఉండిపోయినారు. స్వాతంత్ర్యోద్యమం సాగుతూనేఉంది. ఈ పరిస్థితులలో "మరచి, మన్నించవలసింది" అనే రాజప్రతినిధి సిద్ధాంతాన్ని ఎలా అంగీకరిస్తాం" అని రాజేన్ బాబు ప్రశ్నించినారు. ఎన్నికలు సరియైనపరిస్థితులలో జరుగు అవకాశంలేదంటూ, బీహార్ రాష్ట్రంలో ఇప్పటికింకా నియమ నిషేధములు ఉంటూనే వచ్చినవన్నారు.

"దేశం సంపూర్ణ స్వాతంత్ర్యం పొందేవరకూ, దొరికిన అవకాశమునల్లా కాంగ్రెస్ వినియోగించుకోవాలి. ఈ తీర్మానం మనకు మార్గ సూచిక. అవకాశం దొరికినప్పుడు జారవిడవం." అన్నారు.

మౌలానా నూరుద్దీన్, మహమ్మదత్ గార్లు తీర్మానాన్ని బలపరుస్తూ గత నలభై సంవత్సరాల స్వాతంత్ర్య పోరాటాన్ని వివరించినారు.

మహావీర్ త్యాగీగారు తీర్మానాన్ని ఎదిరించినారు. రాయబారాలు, తద్వారా పరిష్కారం సహాయ నిరాకరణం, ప్రత్యక్ష పోరాటంతో సమన్వయం కావన్నారు. రాయబారాలవల్ల ప్రయోజనం లేదన్నారు. వీటి ఫలితంగా కాంగ్రెస్ నిమ్నకు పోయిందనీ అక్కడ కాంగ్రెస్ అధ్యక్షులే కార్యవర్గంలో చేర సిద్ధపడినారనీ అంతకంటే అవమానకరమైంది మరేమీ ఉండదనీ అన్నారు. తీర్మానంలోని ఆఖరి భాగాన్ని ఎదిరించడం ప్రతి కాంగ్రెస్‌వాది ధర్మంఅన్నారు.

రాధా కృష్ణ అగర్వాలాగారున్నూ తీర్మానాన్ని ఎదిరించినారు.

మౌలానా ఆజాద్ బయటకి వెళ్లగా సర్దార్ పటేల్ అధ్యక్షత వహించారు.

అవినాశలింగంచెట్టిగారు మాట్లాడుతూ కాంగ్రెసు సంఘశక్తిని ఎక్కువ చేసుకోవాలనుకున్నారు.

ప్రకాశంగారు తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదించినారు. "విభ్రాంతులై, నాయకవిహీనులై" అన్నమాటలను తీర్మానంనుంచి తీసివేయాలన్నారు. ప్రజలు విభ్రాంతులూ కాలేదు. నాయకవిహీనులూ కాలేదని ప్రకాశంగారు వాదించారు. "గాంధిగారు భారతదేశములో అహింసాశక్తిని వృద్ధిచేసినారు. ఆఅహింసా శక్తిని కంట్రోలు చేసిన నాయకులను నిర్బంధించగా ప్రజలు హింసాశక్తిని ప్రయోగించినారు. ఈ విధంగా అహింసాశక్తి రక్షణకు వచ్చినారు. ఈ రెండు శక్తులు విస్పష్టముగా ప్రదర్శితమైనందుకు మనం సంతోషించాలి. ఆరు మాసాల పాటు దేశములో ప్రజ్వరిల్లిన దౌర్జన్యాన్ని చూచిన వారెవ్వరూ ఈ దేశముపై పండితాలని అనుకోరనైనా అనుకోము. కాంగ్రెస్ ఓడింపబడిందని భావించేవారిలోనే నొక్కణ్ణికానను. యుద్ధము ముగియడంతోనే కాంగ్రెసు విజయము పొందింది. రానున్న ఎన్నికలు స్వరాజ్య స్థాపనకు మొదటి మెట్టు" అని ప్రకాశంగారు అన్నారు.

సుభాషిచంద్రబోసుగారు ప్రత్యక్ష పోరాటమే కాంగ్రెసువిధానంగా ఉంచేట్లు తీర్మానాన్ని సవరించాలన్నారు. చాలా ఉద్రేకంగా ప్రసంగించారు. "తిరిగి నిమ్నకుపోవద్దని అనుకూలాలు పాలుకావద్దు" అని అగ్రహ్యుని కోరాడు. రాయబారాలు కేవలం కాలహరణానికీ, శక్తిని నీరసంపచేయడానికి ఉపయోగపడునని భట్నాగర్‌గారు హెచ్చరించారు. ఒకవిధానాన్ని ఏర్పాటు చేసేప్పుడు పూర్వాపరాలనుమరచిపోరాదని సంపూర్ణానంద్‌గారు హెచ్చరించారు. ప్రభుత్వం రాయబారాలను ఎప్పుడు సుముఖంగా లేదన్నారు.

సంపూర్ణానంద్ గారు మాట్లాడుతూ ఉండగానే ఆజాద్ తిరిగి వచ్చినారు.

కృపలానీగారు సభ్యుల విచక్షణ లన్నింటికీ సమాధానం చెప్పిన తరువాత ఏసవరణ లేకనే తీర్మానాన్ని సభవారు ఆమోదించినారు. తరువాత సభను అదివారం మధ్యాహ్నం రెండుగంటలకు వాయిదా వేసినారు.

ఎన్నికలసన్నాహం

(1-వ పేజీ తరువాయి)

నల్లనే నాయకులున్నూ ఉత్సాహవంతులు కాగలిగినారు.

ఆ రోజులలో కొంతకాలము బెంగాలులో తిప్పేరాజిల్లాలోనూ బీహారులో కొన్ని ప్రాంతాలలోనూ బొంబాయి రాష్ట్రములో సతారాజిల్లాలోనూ బ్రిటిషు రాజ్యాన్ని సాగనీయకుండా చేసివేసినారు. సతారాలో యీమధ్యవరకున్నూ అట్లాగే సాగింది. గవర్నమెంటువారు బ్రిటిషురాజ్యానికి ప్రతిరాజ్యము నడుస్తున్న దన్నారు." అని నెహ్రూ చెప్పినాడు.

నెహ్రూ ఉపన్యాసము అయిన తరువాత సర్దార్ పటేలు ఆ తీర్మానాన్ని బలపరుస్తూ 1943 వ సంవత్సరములో బెంగాలులో క్షామము వచ్చినందువల్ల బ్రిటిషువారు పరిపాలించే హక్కును పోగొట్టుకొన్నారు అని చెప్పినాడు.

"ఆ క్షామములో ముప్ఫయిలక్షలమంది ప్రజలు చనిపోయినారు. ఇందులో మూడోవంతుమంది ప్రజోద్యమములో చనిపోయి ఉన్నట్లయితే భారతదేశము స్వతంత్రము అయిఉండేది. బెంగాలు క్షామములో అంతమంది జనము చచ్చిపోతూ ఉంటేచూస్తూవున్న గవర్నమెంటుకు ఇక ఒక్కరోజు అయినా పరిపాలనము చేయడానికి హక్కు లేదు." అని పటేలు చెప్పినాడు.

బయట చిరుకలు పడుతూ ఉన్నందువల్ల పండిట్లోకి జనము రావడ మొదలు పెట్టినారు.

నిన్నటిరోజున తన నాకరుచేత విసనకర్రతో విసరించుకొంటూ ప్రేక్షకులలో కూర్చున్న మహారాజాగారు యీ రోజున తాంబూలము ఉమ్మివేయడానికి తోలుతో చేసిన పీకదాను తెచ్చుకొని అందులో ఉమ్మివేయడము మొదలుపెట్టినాడు. చుట్టూ ఉన్నవారు చీవరించుకొన్నారు. వెయ్యిరూపాయలు పెట్టి ఆయన టికెట్టు కొనుక్కొని ప్రేక్షకుడుగా వచ్చినప్పటికిన్నీ ఆయన కాంగ్రెసును ఆమోదించేవాడుకాడని కాంగ్రెసువారు చెప్పినారు.

ఈ సమావేశము చూస్తూఉంటే కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి సర్వసన్నద్ధము అవుతున్నట్లుగా స్పష్టము అవుతూఉంది.

బ్రిటిష్ ప్రతిపాదనలు

(1 వ పేజీ తరువాయి)

జ్య సమరమును త్వరలోనే తుదముట్ట జెయ్యగలరని నమ్ముచున్నారు.

సంస్థానాల అభినందన

మూడవతీర్మాన మిట్లున్నది:- 1942 ఆగస్టు తీర్మానా నంతరము ఉద్యమమునందు పాల్గొన్న ధీరతతోనూ, త్యాగచింతతోనూ నిరోధవిధానము నెదుర్కొన గలిగినందుకు వారికి అభినందన ములనందజేయుచున్నారు.

ఇంకనూ కొన్నిసంస్థానములలో నిర్బంధవిధానము అమలుననందున్నందుకు కమిటీవారు విచారించుచూ అంధరు జైదీలను, డిటెన్యూలను ప్రభుత్వమువారు విడుదల చేయగలరనియు, పెండింగులో ఉన్న ప్రాశిక్యూషనులను, వారంటులను ఉపసంహరించుకోగలరనియు, సామాన్యపరిస్థితుల నెలకొనునటులు చేయగలరనియు ఆశించుచున్నారు.

నిర్మాణ కార్యక్రమము

నిర్మాణకార్యక్రమమును గూర్చినతీర్మానమిది:

భారతప్రజలు రాజకీయముగ చైతన్యవంతులగుటకును, ఆర్థికముగ స్వయంపోషకత్వము సంపాదించుటకును, స్వతంత్ర స్వేచ్ఛాభారతవర్ష పరిపాలనను నెరపుకొనుటకునూ, సాధ్యమైనంతవరకు అన్నిరంగములందును వారిని బాహుళ్యముగ సుశిక్షులను చేయవలెనని ఈ కమిటీవారు తలచుచున్నారు. మహాత్ముని నిర్మాణ పంచదశిని సమర్థతతో నిర్వహించుటవల్లనూ, అహింసాగత్యతను శ్రద్ధగా గుర్తించుటవల్లనూ అట్టిశిక్షణ సాధ్యమగును. అందువల్ల కాంగ్రెసుసంఘము లన్నియు, కాంగ్రెసువారందరు ఆ నిర్మాణకార్యక్రమమును అమలుజరుపుటకు సర్వాయత్నము కావలెనని ఈ కమిటీవారు హెచ్చరించుచున్నారు.

అజాద్ హింద్ ఫౌజ్ యోధ రక్షణ

సుభాష్చంద్రబోసు ఏర్పచిన ఆజాద్ హింద్ ఫౌజ్ ఉద్యోగుల, యోధుల డిఫెన్సుకుగాను వర్కింగుకమిటీహారు ఈ క్రింది డిఫెన్సుకమిటీని నియమించినది:- సర్ సప్రూ, బూలాభాయిదేశాయి, డా॥ కట్జూ, పండితనెహ్రూ, అసఫాలీ, రఘునాథశరణ్ గారలు. వీరికి కోశాధ్యక్షుడు చేసుకొనే అధికారము ఇవ్వడమైనది. రాయన్న కోర్టు మార్షల్ విచారణలో ముద్దాయిల రక్షణకు, పూనుకొందురు. ఆజాద్ హింద్ ఫౌజ్, అట్టి ఇతరసంస్థల యోధుల విచారణలో వీరు ముద్దాయిలపక్షము వాదము నిర్వహింతురు.

కార్యసంఘమువారు ఇవాళఉదయం 3 గంటలు తర్చించి పై తీర్మానముల తయారుచేశారు. పూజముగ అ. భా. కాం. సంఘము ఆదివారము సాయంత్రము ఆఖరు కావలసుకొనుచు, కార్యసంఘం వారు తమ సమావేశమును సోమవారం ఉదయమునకు వాయిదాపేసిరి.

విధ్వంసకు లెవరు?

బొంబాయి, సెప్టెంబరు 22: అ. భా. కాంగ్రెసు సంఘ సమావేశములో తొలి నాటి చర్చలు వినిపించకుండుటకు శబ్ద విపుల యంత్రముల తంతుల సెవరో తెంపి విఫలమొనర్చి యుండవలెననే ప్రస్తావన వినిపిస్తోంది. అ. భా. కాం. సంఘములో నెహ్రూ ప్రసంగంవల్ల ఈ ప్రశ్న ఉదయించింది. నెహ్రూప్రసంగం పందింలో కొన్ని భాగములవారికి వినిపించనందున వారు వినిపించలేదని గోలచేయుచువచ్చిరి. అవి మరమ్మతుఅగునని వారిని ప్రశాంతపరచుచు నెహ్రూ ఇట్లుచెప్పాడు. అక్కడ ఏదో అల్లరిజరిగింది. నాల్గుచోట్ల తంతులు కత్తిరించినట్లు నాకళ్లతో నేను చూశాను. ఇది ఎల్లాజరిగిందో మాకు తెలియుటలేదు. అవి సరిగ్గా పనిచేసేదాకా ఓపికపట్టండి.

ఈ సమావేశమునకు పూర్వము దుండగీండ్లు కొందరు అల్లరిచెయ్యగలరను వదంతులు వ్యాపించెను.

నెహ్రూ తీర్మానం

(1-వ పేజీ తరువాయి)

మైన అధ్యాయం ఏర్పడిందని కూడా తెలియజేశాడు. ప్రభుత్వం ఎంత నిరంకుశంగా ప్రవర్తించినప్పటికీ, ప్రజల స్వాతంత్రోత్సాహం అవిచ్ఛిన్నమై నిల్వగలిగిందని వారన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ఇంకా ఇలా ప్రసంగించాడు: "నాయకులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. మామూలుగా ఎవరి సహాయం కోసం, ఎవరి మార్గదర్శకత్వం కోసం ప్రజలు ఎదురు చూసేవారో, వారులేరు. అందువల్ల ప్రజలు తమకుతామే నాయకత్వం వహించారు. తమంతట తామే చేయజేసుకున్నారు. ఇక్కడ కూచుని మనలో ఎవరైనప్పటికీ ఆ నాటి ప్రజలచర్యపై తీర్పు ఏ విధంగా చెప్పగలం? ఇప్పుడు ప్రజలను వ్యాఖ్యానించడం సులభమే. అక్కడ ఒకపోటు ఇక్కడ ఒకపోటు పొడవవచ్చు. కారాగార బద్ధుణ్ని కాకుండా, నేనే ఆ నాడు వెలుపల వున్నట్లయితే, నా వైఖరి ఏ విధంగా వుండేదో చెప్పలేను. ప్రజలు కట్టుబాటు తో తమ నాయకులను తమే, తమపద్ధతులను తామే ఏర్పాటు చేసుకొన్నారు. సతారా, బీహారు, మిడ్నాపూర్, బెంగాలులోనే తదితర ప్రాంతాలలో, యు. పిలో ఆనాడుజరిగిన సంఘటనలు ప్రజల స్వాతంత్ర్యసమర చరిత్రకు అపోఘమైన అధ్యాయాన్ని చేర్చినవి.

బ్రిటిషు మిలిటరీ బలసంపదను ప్రభుత్వం ప్రజలపై విశృంఖలంగా ప్రయోగించి దౌర్జన్య విధానాన్ని అమలుపరచింది. యుద్ధం పేరిట, యుద్ధకృషి పేరిట ప్రభుత్వం అనేక చర్యలు జరిపి, తిరుగుబాటు సాగిస్తున్న ప్రజలను అణగదొక్కాలని సంకల్పించింది. యు. పి. లో తదితర రాష్ట్రాలలో కొన్ని గ్రామాలపై సామూహిక జరిమానాలను విధించింది. ప్రజలపై తుపాకి కాల్పులు సాగించింది. ప్రజాబాహుళ్యం వీటన్నిటినీ ఎదుర్కొని నిలిచింది. ఇంతటి అజేయమైన స్వాతంత్ర్యకాంక్షను, ప్రజలు ప్రదర్శించినట్లు ఇటీవల దేశచరిత్రలో కానరాదు. (హర్షధ్వనులు)

నేను విడుదలైన తర్వాత దేశంలో చాలావరకు పర్యటనం చేశాను. కాంగ్రెసును అనుసరించాలనే స్థిరసంకల్పం ప్రజలలో బాగాకనిపిస్తున్నది. కాంగ్రెస్ నాయకులు ఉపన్యసిస్తున్నారని తెలిసి ప్రజలు ఇంత తండోపతండాలుగా ఇంత ఉత్సాహంతో ఇదివరకెన్నడూ రావడం నేనెరగను. ఇందుకు గర్వపడుచున్నాను. ప్రభుత్వం తన బలంవల్ల ప్రజలను అణచివేసినట్లు బయటికి కనబడవచ్చు. కాని నూత్న ఉత్సాహంతో, నూత్న జీవితవికాసంతో ప్రజలసంకల్పం తిరిగి బయటపడుతున్నది.

ప్రజలలో కాంగ్రెసు పలుకుబడి క్షీణిస్తున్నదని ప్రభుత్వప్రతినిధులు తరుచు ప్రకటిస్తుండేవాడు. ఇసుకవేస్తే రాలకుండా అపరిమితోత్సాహంతో నాయకులను ప్రజలు సన్మానిస్తున్నారంటే, కాంగ్రెస్ పలుకుబడి క్షీణిస్తున్నదనడానికి సూచన ఇదేనా? కొంతమంది ఈ ద్వితీయప్రపంచ యుద్ధాన్ని ప్రజాయుద్ధమని పిలుస్తున్నారు. ప్రజాయుద్ధం ఎక్కడవచ్చింది? ఎందుకువచ్చింది? మనభారతీయులకు సంబంధించినంతవరకు ఒకే ఒక యుద్ధంవచ్చింది. అదే, ప్రభుత్వ నిరంకుశ దౌర్జన్య విధానంపై ప్రజలు సాగించినయుద్ధం."

నెహ్రూ ఈవిధంగా ప్రసంగిస్తుండగా సభాస్థలము ఒకమూల కొంత అలజడియలుదేరింది. నెహ్రూమాటలు తమకు వినబడడంలేదని ప్రేక్షకులు అన్నారు. ఓపికపట్టవలసిందని ప్రేక్షకులను నెహ్రూ కోరారు. నాల్గుచోట్ల దూరశ్రవణయంత్రాల తీగెలను కత్తిరించి వేసినట్లు తాను 21 ల తేదీనే కని పెట్టినట్లు జవహర్‌లాల్ తెలియజేశాడు. తర్వాత తన ప్రసంగాన్ని ఇలా సాగించాడు.

"జాతీయవాదంకంటే అంతర్జాతీయవాదమే ప్రధానమైనదని కొందరు అంటున్నారు. అంతర్జాతీయవాదులు కావడానికి ముందు అందరూ జాతీయవాదులై వుండాలి. మీ దేశానికి ప్రపంచములో స్వతంత్ర స్థానం లభ్యంకానిదే, అంతర్జాతీయవాదనే కావాలని ఏ విధంగా చెప్పడానికి వీలుంటుంది.?..... ప్రజలలో ఈ నాడు అపారమైన ఉత్సాహం, కాంగ్రెసు ఎవరి భక్షకనిపిస్తున్నది. దీనిని సరియైన మార్గములో నడపవలసిన బాధ్యత నాయకులపై వున్నది. ఎన్నికలే మనకు ప్రధానమైనవి కావు; స్వాతంత్ర్యాన్ని సాధించాలనే స్థిరసంకల్పాన్ని ప్రజలు కనబరచడమే ముఖ్యమైన విషయం. నాయకులు ప్రజల స్థైర్యోత్సాహాలను సవ్యమైన పంథాలో నడపాలి.

సర్దార్ పటేల్ గర్జన

నెహ్రూ తీర్మానాన్ని సమర్థిస్తూ సర్దార్ పటేల్ ఈ విధంగా సింహగర్జన చేశాడు: ఇదే సభాస్థలంలో 1942 లో మనం ఆగస్టు తీర్మానాన్ని చేశాము. ఆ తీర్మానాన్నిబట్టి మహాత్మునికీ, వైస్రాయికీ మధ్య సమాలోచన జరగవలసింది. బ్రిటిష్ ప్రభుత్వంతో కాంగ్రెస్ సమాధానపడాలని కోరడమే ఆ తీర్మానంలో ఆ అంశాన్ని పొందుపరచడానికి కారణం. ఆగస్టు 9 తేదీ ప్రాతఃకాలానికే ప్రభుత్వం కాంగ్రెస్ పై పెద్దపెట్టున యుద్ధం ప్రకటించినందువల్ల ఆ సమాధాన పద్ధతి ఆచరణకు అసంభవంగా పరిణమించింది. ఏ. ఐ. సి. సి. సభ్యులందరినీ, కొన్ని వేలమంది కాంగ్రెస్ వారులను ప్రభుత్వం ఆనాడు అరెస్టుచేసింది. ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేయడానికి, బ్రిటిషు ప్రభుత్వం తన సర్వబలసంపదనూ ప్రయోగించింది. ప్రభుత్వం సాగించిన ముట్టడి ఫలితంగా జరిగిన సంఘటనలన్ని చరిత్రాత్మకమైనవి. ఇక్కడ వాటిని నేను వివరించబోవడం లేదు. 1942 చరిత్రను కాంగ్రెస్ న్యాయబూనుకున్నప్పుడు 1942 నాటి సంఘటనలన్నీ పూర్తిగా తెలియగలవు.

సర్ విన్‌స్టన్ చర్చిల్ హాంకరపత్రానికి "కాంగ్రెసు విప్లవం" అని ప్రభుత్వం పేరు పెట్టింది.

ఆ కరపత్రానికి పెట్టిన పేరుతో నేను ఏకీభవిస్తున్నాను. భారతదేశంలో 1857 లో విప్లవం వచ్చింది; తిరిగి అదే మాదిరి విప్లవం 1942 లో వచ్చింది. ప్రజాస్వాతంత్ర్య కాంక్ష స్పష్టపడింది. 1942 నాటి విప్లవానికి వున్న ప్రజాబలాన్ని ఇటు కాంగ్రెస్, అటు ప్రభుత్వం కూడా సరిగా అవగాహన చేసుకోగలిగినవి. 1942 విప్లవం క్రమపద్ధతిపైజరగలేదని నావాదన. క్రమపద్ధతిపై ఆ విప్లవాన్నే సాగించి వున్నట్లయితే, తిరిగి మనం స్వాతంత్ర్య సమరం సాగించవలసిన అగత్యమే వుండేది కాదు. 1942 ఆగస్టులో కాంగ్రెసుఉద్యమాన్ని ప్రారంభించేముందు లేదు. ప్రభుత్వం మెరుపుయుద్ధం సాగించి, నాయకులందరినీ కారాగార బద్ధులనుచేసింది. ప్రభుత్వం కొట్టినదెబ్బకు, ఆత్మరక్షణార్థం ప్రజలు దేశమంతటా ఎదురు తిరగవలసి వచ్చింది. ప్రజలు అవలంబించిన పద్ధతిలో నాకు తప్పేమీ కనబడడంలేదు. మన మందరం మానవ మాత్రులం. ఆ విషయాన్ని మరచిపోకూడదు.

బెంగాలు క్షామాన్ని గురించి సర్దార్ పటేల్ ఇలా ఉపన్యసించాడు. "ప్రజలు ఆకలిబాధతో మలమలాడి చావడం ఒక్క భారతదేశంలో తప్ప ప్రపంచములో ఏ ఇతర దేశంలో నైనా జరగగలదా? ప్రజలు ఆకలితో అలమటిల్లి చచ్చిపోతే, ప్రభుత్వం అందుకు తనకేమీ బాధ్యతలేనట్లు తప్పుకోవడం ఎక్కడైనా వున్నదా? క్షామపీడిత బెంగాల్ ప్రాంతాలను ఒకసారి చూడడం అవసరమనే ఉద్దేశంకూడా ఆ నాటి వైస్రాయి లార్డు లిన్‌లిత్‌గోకు కలగలేదు. అల్లాంటిప్రభుత్వం అధికారంలో వుండడానికే అధికారంలేదని ఘంటాపథంగా చెబుతున్నాను.

యుద్ధం ఇప్పుడు ఆఖరైంది. ఏటంబాంబు యుద్ధాన్ని ముగించింది. ఇందువల్ల కొత్త పరిస్థితి ఏర్పడింది. దీన్ని సమగ్రంగా కాంగ్రెసు సమీక్షించడం అవసరం. ఎంత బలసంపదగల దేశమైనప్పటికీ, ఏటంబాంబు ముందు ఆబలమంతా నిరుపయోగమే. మహాత్ముడు కాంగ్రెసుకు అహింసా సిద్ధాంతాన్ని ఉపదేశించాడు. దౌర్జన్యాన్ని దౌర్జన్యంతోనే ఎదుర్కొంటామంటే, అరాజకం ఏర్పడుతుంది. అందువల్ల ప్రపంచం అహింసా విధానాన్ని అవలంబిస్తేనే తప్ప ప్రయోజనం లేదు."

"క్విట్ ఇండియా" తీర్మానాన్ని గురించి సర్దార్ పటేల్ ఇలా ప్రసంగించాడు: "1942 లో కాంగ్రెసు ఆమోదించిన "క్విట్ ఇండియా" తీర్మానం యథాప్రకారంగా ఉండనేవున్నది. ఆ తీర్మానంలో ఒక్క పొల్లుమాటకూడా మార్చవలసిన అగత్యం లేదు. అంతే కాదు, కాంగ్రెస్ వారు త్వరలోనే "క్విట్ ఇండియా" అనడానికి బదులు "క్విట్ ఆసియా" అని కూడా అనవలసివస్తుంది.

ఆసియాఖండంలో స్వాతంత్ర్యం లేనంతవరకు, ప్రపంచానికి స్వాతంత్ర్యంలేదన్నమాట. భారతదేశం బాహ్యశృంఖలాలలో పడివున్నంతవరకు, ఆసియాఖండ ప్రజలకు బాహ్యమైన స్వాతంత్ర్యంలేదు. అందువల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించాలన్నదే కాంగ్రెసు స్థిరసంకల్పం. దేశ స్వాతంత్ర్య సాధనకు మనం గత 60 సంవత్సరాలుగా కృషిచేస్తున్నాము. ఇంతవరకు కృషి ఫలితం మన అనుభవానికి రాలేదు. దేశస్వాతంత్ర్యాన్ని కాంగ్రెసు సాధించి తీరుతుంది. గత మూడు సంవత్సరాలలో భారతదేశప్రజలు తమదీక్షాబలాన్ని ప్రదర్శించారు. ప్రజలు ప్రదర్శించిన దీక్షాబలాన్ని నెహ్రూ తీర్మానం ఉత్తమ ధోరణిలో బ్లాఘిస్తున్నది. ప్రజల ఉత్సాహాన్ని సక్రమ మార్గంలో నడిపి, కాంగ్రెస్ దేశస్వాతంత్ర్యసాధనకు వినియోగించుకోవడమే ఇక కర్తవ్యం.

సర్దార్ పటేల్ గర్జన

నెహ్రూ తీర్మానాన్ని సమర్థిస్తూ సర్దార్ పటేల్ ఈ విధంగా సింహగర్జన చేశాడు: ఇదే సభాస్థలంలో 1942 లో మనం ఆగస్టు తీర్మానాన్ని చేశాము. ఆ తీర్మానాన్నిబట్టి మహ

కావలెను

అడ్డంకి పంచాయతీబోర్డు ఆఫీసులో లోకల్ కాంట్రాక్టరుగా పనిచేయుటకు త్యాంకి చేయు కావలెను. స్కీలు రు 19/-లు లగాయతు రు 20/- లు వరకు. డివిడెండ్ నెస్సు అలవన్సు నెలకు రు 16/-లు. కనీసపు విద్యా యోగ్యతలకు చిన్న ఫారము ప్యాసయిన చాలును. వయస్సు, కులము, పూర్వపు పర్విసు మొదలగు వివరములతో దరఖాస్తులు 30-9-46 తేదీలోపుగా యీ దినపత్రికి చేరవలెను. ఖాయపుపోస్టు.

(సం) ఘాళిపాళ్ల చింపిరయ్యచౌదరి,
ప్రెసిడెంటు,
పంచాయతీబోర్డు, అద్దంకి, గుంటూరుజిల్లా.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్లకవరుసహా పంపుటకు రు 2/- సంవత్సరఫలితం నెలలవారీ రు 3/-.
పండిత శేషాని సోమేశం శర్మ, శాకినాడ.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్ఆఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నాడ్రువీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:
యెస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, వరకువాకం.
బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు నట్ఆఫీసులు కలవు.

డిపాజిట్లు చేసిన చందా చేయబడిన
మూలధనము రు. 60,00,000
పుచ్చుకొనిన మూలధనము .. 33,66,622
రిజర్వుఫండు .. 35,00,000
30-6-45 తేదీకి డిపాజిట్లు 12½ కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును
వివరములకు బ్యాంకు యే ఆఫీసులైనవారి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

B.N. 101.

పొడుగుగా పెరుగుటకు

16 రోజులలో 1 మొదలు 4 అంగుళములవరకు ఎక్కువ పెరగవచ్చును. గ్యారంటీ ఇవ్వబడును. మీరు పొట్టిగావున్నారంటే, మీశరీరంలో 200 పెరుగుదుగ్రంథులు పనిచేయకపోతేనే కార్యక్షమము. టాల్సిపైన్ శాస్త్రీయప్రక్రియ. ఈ గ్రంథులను ప్రేరేపించి 16 రోజులలో మీ మెత్తదనం పొడిగించును.

టాల్సిపైన్ బిళ్లలు ఇంగ్లండులో ఒక గొప్ప లేబరేటరీలో తయారుచేయబడినవి. ఆ విధానము వైద్యులందరు తెలిసికోవచ్చును. రోజుకు 2 బిళ్లలు వంతున 16 రోజులు తినినట్లయితే అంగుళాలు అంగుళాలుగా మీమెత్తు హెచ్చుతున్నట్లు గమనింపగలరు. అనేకమంది యీ గ్రంథుల ఆహారమువల్ల దీర్ఘదిన ఫలితము పొంది ఆశ్చర్యపడ్డారు.

టాల్సిపైన్ గ్రంథుల ఆహారపు ప్రతి బ్యాక్సులోనూ గ్యారంటీ పుచ్చబడును.
ఇతర అనుకరణలు తినకోవడము. టాల్సిపైన్ పేరు చూచి తినికొనుడు.
ఖరీదు ప్యాకెటు రు. 5-8 పోస్టేజి ప్యాకింగు రు. 1/- అదనము.
రోజూ ఎక్కువ ఆర్థికతోపాటు అధికారమైన అనేక యోగ్యతాపత్రాలు దక్కుచున్నవి.

MADE IN ENGLAND
TALSPINE
GLAND FOOD TABLETS
NAS.

డిస్ట్రిబ్యూటర్లు:
ది బ్రిటిష్ ట్రేడింగ్ కంపెనీ,
నవాబ్ బిల్డింగు, రామస్వామి అండ్ సన్సు
రిమిటెడ్ డాడుల
Dept (A-M.) 337. హారనస్ రోడు. బొంబాయి

"కంటిపోర" దుమ్ము అదరేషా లేదంటి నయమగును. వాడుకొలెక్కువ బరిట్ Eyerit కొంచెకాలం వాడితే వెంటనే గుణ మిస్తుంది. వేనరువేలమందికి నుదిటినను. బుడ్డి రు. 1 4.0 తాలుకు లండ్రిపరోవ్రాయుడు.
Dr. R. MOHALANOVIS,
Post Box No. 10013, Calcutta.

కుష్ఠు
దద్దుర్లు, సెగ, నవాయి, మొదలైన సరళ చేహుములకు
గ్యారంటీ చికిత్స.
10 రోజులలో బ్యాలెన్సులు. యోగ్యతాపత్రములు ఉచితము
రెడ్డి అండ్ కో (రిజిస్టర్డు)
గోపాలపురము, తణుకు.

సంపూర్ణస్వాతంత్ర్యం వచ్చేదాకా దురవస్థ తొలగదు

"గాంధిజీ, నెహ్రూ ల్లాంటి నిస్సంగులైన నాయకులు లభించడం మన అదృష్టం"

శ్రీ గగనవిహారీలాల్ మెహతా

"నూతన ప్రపంచ వ్యవస్థలో భారతదేశ స్థానం" గురించి ఉపన్యసించమని మిత్రులు కోరారు. ఈసందర్భంలో ఒకసంగతి జ్ఞాపకం వస్తూంది. ఒకాయన్న, "వన్ లాండ్ లో పాములు"ను గురించి ఉపన్యసించమన్నారట. ఆయన నిలబడి, స్నేహితులారా, ఐస్ లాండులో పాములే లేవని ఉపన్యాసం ముగించి కూర్చున్నాడట. ఆలాగే, అసలు నూతన ప్రపంచ వ్యవస్థ ఏదీ అని ప్రశ్నిస్తున్నా. ఆలాంటిది ఒకటుంటే, తర్వాత దానిలో భారతదేశ స్థానాన్ని గురించి ఆలోచించవచ్చునని జి. యల్. మెహతాగారు యిటీవల బెజవాడలో యిలా ఉపన్యసించారు. నూతనప్రపంచ వ్యవస్థ అనేది ఎక్కడా లేదు. పాత ప్రపంచ దురవస్థే మరల ప్రత్యక్షమౌతోంది. యుద్ధకాలంలో, స్వపరిపాలనం, స్వాతంత్ర్యం అనే కల్లబొల్లి మాటలు వినపడినా, యుద్ధానంతరం, మరల మలయా, జావా, సుమిత్రా, మొదలైన దేశాల్లో మళ్లా తెల్లవారి అధికారం మరింత దృఢంగా స్థాపించబడుతోంది. అట్లాంటిక్ చార్టరు పసిఫిక్ సముద్రంలో గిరవాటేయ బడింది. పోనీ పసిఫిక్ చార్టరనే దేమైనా వస్తుందనుకున్నాం. కాని చర్చిలుగారు, తాను బ్రిటిషు ప్రధానమంత్రిత్వం స్వీకరించడం, బ్రిటిషు సామ్రాజ్య విచ్ఛిత్తుకోసం మాత్రం కాదని స్పష్టంగా చెప్పనే చెప్పాడు. అందువల్ల పసిఫిక్ చార్టరెక్కడ నుండివస్తుంది. ఫలితం, విముక్తిచేయబడి స్వతంత్రం యివ్వబడతా యనుకున్న ఆగ్నేయ ఏషియా దేశాలన్నీ తిరిగి జయింపబడడం మాత్రం జరిగింది.

భారతదేశ స్థితి

"భారతదేశం స్వతంత్రం అయ్యేవరకూ నూతన ప్రపంచ వ్యవస్థలో ఎట్టి స్థానమూ దానికి లభించుటకల్లా. భారతదేశ విదేశాంగ విధానం వైట్ హాలులో నిర్ణయింపబడినంతకాలం, భారతదేశానికి ప్రత్యేక విదేశాంగ నీతి ఎక్కడనుండి వస్తుంది? నేనుక ప్రపంచ ఆర్థిక విభానాలను చర్చించి నిర్ణయించేందుకు అమెరికాలో బ్రెటన్ వుడ్స్ అనేచోట సభ జరిగింది. ఆ సభలో ఈ విషయమై విచారించేందుకు ఒక కమిటీ వేశారు. భారతప్రతినిధులు ఎంత చెప్పుకున్నా అందులో భారతదేశానికి స్థానం యివ్వలేదు. నిజం చెప్పకలేనంటే, చైనా తరపున చేయబడిన ప్రయత్నాల కంటే భారతదేశం తరపునే గట్టి ప్రయత్నం చేయబడింది. కాని ఆ సభ సమావేశకర్త మార్గెంథో భారతదేశానికి ఈ కమిటీలో స్థానం యివ్వడమంటే, బ్రిటిష్‌వాళ్ళకి అదనంగా మరో ఓటివ్వడమన్నమాట అన్నాడు. తర్వాత చికాగోలో అంతర్జాతీయ విమాన యాన మహాసభ జరిగింది. అంతర్జాతీయ విమానరహదారులలో, భారతదేశానికి కత్యంత ప్రాముఖ్యమైన స్థానం ఉన్నప్పటికీ, భారతదేశానికి, ఆ మహాసభ కమిటీలో స్థానం నిరాకరింపబడింది. ఈ మన్య మనసేశంలో ఒకచిల్లా అంతలేని క్యూబా దేశాన్ని రాజీనామా పెట్టమని, దాని కిచ్చిన స్థానాన్ని భారతదేశానికివ్వడానికి ప్రయత్నం జరుగుతోంది. ప్రపంచంలో, జనాభావిషయంలో 2 వ స్థానం ఆక్రమిస్తూ, అనంతమైన జాతీయసంపద గలిగి, యుద్ధనిర్వహణంలో అద్వితీయమైన త్యాగాలు చేసినప్పటికీ భారతదేశస్థితి ఈలా నున్నది.

ప్రపంచ భద్రతాసంస్థ ఏర్పరచడం కోసం సమావేశపర్చబడిన శాన్ ఫ్రాంసిస్కో మహాసభలో గాని, ఆ మహాసభలో ఏర్పాటు చేయబడిన ప్రపంచ భద్రతా సంస్థలో గాని భారతదేశానికి ఏమీ స్థానం లేకపోయింది. ఈ ప్రపంచ భద్రతా సంస్థలో సభ్యులెవరూ? ఐదునుగురు పెద్దలని అన్నారు. అనగా ఇంగ్లాండు, అమెరికా, రష్యా, ఫ్రాన్సు, చైనా. నిజం చెప్పాలంటే అసలు లెక్కకుపచ్చేది నిన్నటు పెద్దలే. అమెరికా, ఇంగ్లాండు, రష్యా. మిగిలిన ఇద్దరూ, బీదబంగుపుల మూటాతో, కనికారం కొద్దీ చేర్చుకోబడ్డారు. మొదట్లో అసలు చైనాకు సీటు యివ్వదల్చకున్నారు. కాని తర్వాత, ఏలాగో యిచ్చారు. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పవలసి ఉంది. అంతర్జాతీయసమ్యాదాన్ని గురించి, మనం ఎంత బడాయిలు చెప్పుకొంటున్నా అంతర్జాతీయ సమావేశాల్లో చివరకు మన ఇరుగుపొరుగున్న ఉండి ఆసియా ఖండపు దేశమైన చైనా కూడా, భారతదేశంతో ఎంతమాత్రమూ సూటారాం కన్పచ్చడం లేదని చెప్పడానికి బాధ కల్గుతోంది. అనేక సమయాల్లో, రెండుదేశాలనూ సమానంగా బాధిస్తున్న సమస్యల మైదానాలు, అమెరికా, ఇంగ్లాండులకు ఏ మాత్రం కష్టం తోస్తుందనే అనుమానం కల్గినా, చైనా ప్రతినిధులు భారతదేశంతో సహకారం నిరాకరించారు. భవిష్యత్తులో చైనా, చైనా ప్రభుత్వం ఈ పద్ధతి వదలిపెట్టి, సామ్రాజ్యవాదుల సామ్రాజ్యవాదుల సెనిరించడంలో భారతదేశంతో చేయికల్పుతుందని ఆశిస్తున్నా. ప్రపంచ భద్రతాసంస్థలో అధికారం వహించేందుకు ఈ ముగ్గురు పెద్దలకు ఉన్న హక్కేమిటి. వారు ముగ్గురు, ప్రపంచాన్నంతటినీ జయింపగల శక్తి సమన్వితులగుటయేకదా. ఈ ముగ్గురిలో, నిజంగా అమెరికా రష్యాలే ప్రథమశ్రేణికి చెందిన దేశాలు. బ్రిటను ఈ యుద్ధంలో నానిముందు రెండోరకం దేశమైంది. కనుక వానితో సమాన ప్రతిపత్తి పొందాలంటే బ్రిటను, తన సామ్రాజ్యాన్ని మరింత దృఢంచేసికోవాలసిన అవసరం కల్గింది.

జర్మనీ, జపాను, ఇటలీలు సామ్రాజ్యాలు కల్గిఉండడం, సంపాదింప ప్రయత్నించడం మహాపరాధం క్రింద గొంతెత్తి అరచారు. కాని, ఆపనే అమెరికా, రష్యా బ్రిటను చేస్తే ఏమీ తప్పుకాదు కాబోలు. ఈమధ్య అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ మాట్లాడుతూ ప్రపంచంలో మానవులందరికీ స్వేచ్ఛ స్వాతంత్ర్యం కల్పించేందుకే ఈ యుద్ధం చేస్తున్నామని అన్నాడు. మరి దీని అర్థమేమి? ఒక్కటే. పాశ్చాత్యులెవడైనా, ప్రపంచ మానవ స్వాతంత్ర్యం స్వేచ్ఛలంటే, అక్కడ మానవులంటే శ్వేతజాతికి చెందిన మానవులనే అర్థము. నల్లజాతులు అసలు వాళ్ళదృష్టిలోనే ఉండరు.

ఈ విదుగురు పెద్దలూ ప్రపంచాన్నంతా సంరక్షించే పోలీసువాళ్ళమని అన్నారు. కాని ఈ పోలీసువాళ్ళమధ్య తగాదాలువస్తే ఎవరు తీరుస్తారు. తగాదాలు పొడచూపే సూచనలపుడే ప్రారంభమయ్యాయి. మొదట్లో, అటంబాంబు సాధించడం చాలా ఘనకార్యం అనుకొని, అమెరికా బ్రిటనులు రెండూ ఆ రహస్యం తమ యిద్దరికి మాత్రం తెలుసునన్నారు. కాని అటంబాంబు ఉపయోగించగానే, దాని మహా విధ్వంసకశక్తిని చూచి ప్రపంచమంతా, ఆ బాంబు ఉపయోగాన్ని ఎలుగెత్తి దూషించడం ప్రారంభింపగానే, బ్రిటను వెంటనే ఆ రహస్యంతన కెంతమాత్రం తెలియదని, అమెరికా ఒక్కడానికే తెలుసునని తప్పుకున్నారు. ఈలోగా ఈ రహస్యం ప్రపంచ భద్రతాసంస్థకు వశపర్చాలని రష్యాపట్టుబట్టింది. దేనా ఈ సంస్థ ఉపసంఘమైన వివిధరాజ్యాల విదేశాంగమంత్రుల సభ సమావేశమయ్యేసరికి, ఆ సమావేశంలో ఈ విషయం చర్చకురాదనీ, అసలు ప్రపంచ భద్రతాసంస్థే ఈ విషయం చర్చిస్తుందనీ అన్నారు. ఈలోగా రష్యా ఈ రహస్యమంతా తన కిదివరకే తెలుసునని. ఈ విధంగా దేశాలమధ్య శాంతి అనేది మృగ్యమవుతూంటే నూతన ప్రపంచ వ్యవస్థ అనేది ఏలా ఏర్పడుతుంది. చైనాదేశపు యోగిపుంగవుడైన లిన్ యూటాంగ్ ఒకసారి ఈలాగన్నాడు. "మానవుల హృదయాల్లో శాంతి ఉంటేనేగాని, ప్రపంచంలో శాంతి ఏర్పడదు." పెద్ద దేశాలన్నీ తమతమ వలసరాజ్యాలు, సామ్రాజ్యాలు వదులుకోడాని కేమాత్రం యిష్టపడడం లేదు. జిబ్రాల్టరుమీద స్పెయినుకు మొరాయిస్ మీద యీజిప్టుకు, సింగపూరుమీద మలయాకు, హాంకాంగ్ మీద చైనాకు అధికారం లేకపోతే ఈ అధికారాలన్నీ ఇంగ్లండుకు ఏ స్థాయిలో ప్రకారం సంక్రమించాయి. శాన్ ఫ్రాన్సిస్కో సభలో రష్యా వలసరాజ్యాలకు స్వతంత్రంయిచ్చే ప్రసక్తి తీసుకురస్తే మిగిలినవారందరూ ఏకగ్రీవంగా త్రోసిరాజన్నారు. కనుక ఈ సామ్రాజ్యవాదం ప్రపంచంలో రూపుమాసిపోవంతవరకూ శాన్ ఫ్రాన్సిస్కో చార్టరుకు చిత్తుకాగితాని కున్నంత విలువకూడా లేదు.

ప్రపంచ వ్యవహారాల్లో ఈ సామ్రాజ్యవాద తత్వాన్ని జీవంతో ఉంచడం వల్ల ఏటంటి ఫలితాలు కలుగుతున్నవి. అవుడే తెలియవస్తోంది. జర్మనీచే పూర్తిగా ఓడింపబడి చావుతప్పి కన్నులొట్టబోయినట్లు, అమెరికా, రష్యా, ఇంగ్లండుల సహాయంతో తిరిగి బ్రతికి బయటబడ్డ ఫ్రాన్సు, అప్పుడే, తనవలసరాజ్యమైన ఇండో చైనామీద అధికారం తనకు తిరిగి కట్టబెట్టాలని పట్టుపట్టుతోంది. అంతన్న విగ్రహం ఇటలీ కోరికలు. ప్రపంచమంతటివల్ల రాతులుగ్రింద దేశింపబడిన అనురాజ్యాలలో ఒకటై, పూర్తిగా ఓడింపబడి, ఇంకా మిత్రరాజ్యాలపాలన క్రింద ఉన్న ఇటలీ, తనపూర్వ వలసరాజ్యమైన లిబియాను లేకపోతే రొమాలని మరల కోరుతోందంటే ఇంతకన్నా విపరీతం మరోటుంటుందు. ఇలా కోరగల్లడానికి జరుతేకారణం కన్పడుతోంది. లిబియా, ప్రజలు అరబ్బులు, నల్లవారు. అందువల్ల ఇటలీ తనపాతచరిత్ర ఎలాంటిదైనప్పటికీ, ధైర్యంతో లిబియాను కోరవచ్చు నన్న మాట.

కాని, అసలు నూతన ప్రపంచ వ్యవస్థ అనేది ఏర్పడినో ఉజ్జ్వలమైన పూర్వచరిత్రగల భారతదేశం ఆ వ్యవస్థలో, ఉత్తమ స్థానం ఆక్రమించేందుకు సంపూర్ణమైన అర్హత కలిగిఉందనటం నిస్సందేహమైన సంగతి. బ్రిటీషు కామన్ వెల్తులో, ప్రముఖ స్వతంత్రదేశం క్రిందనూ, ఆసియాలో ముఖ్యమైన దేశాల్లో ఒకదాని క్రిందనూ, భారతదేశం ఆ వ్యవస్థలో ప్రముఖస్థానం ఆక్రమించగలదు. సైద్ధాంతికంగా భారతదేశానికి గల స్థానంవల్ల ఇటు పూర్వపు బర్మా, మలయా, జావా మున్నగు దేశాలతోను, అటు పడమట మధ్యప్రాచ్యదేశాలతోనూ భారతదేశం విపులమైన వర్తకం కొనసాగించగలదు.

నైతిక విజయం

ఇటీవల, ముఖ్యంగా ప్రస్తుత యుద్ధానంతరం, మహాత్ముడే ఉపదేశించిన అహింసాతత్వాన్ని, అధిక్షేపించడం ఒక వేడుక, అలవాటు అయింది. అహింసా విధానం, పూర్తిగా కొనసాగిస్తే, హాస్యాస్పదమైన పరిస్థితు లేర్పడతాయని, అసలు అంతర్జాతీయమైన తగాదాల్లో అహింస ఎందుకు పనికివస్తుందని ప్రశ్నిస్తున్నారు. కాని హింసా సిద్ధాంతాన్ని పరమావధికి తీసికొనివచ్చి, క్షణంలో రెండున్నరలక్షల ప్రాణాలని బలితీసికొన్న ఆటంబాంబు ముందర, మీ హింసాతత్వం ఎందుకు పనికివస్తుంది. అని తిరిగి ప్రశ్నిస్తున్నా. వ్యక్తులమధ్య వచ్చే తగాదాలు, బలప్రయోగంద్వారా గాక, వాదోపవాదాల వల్ల పరిష్కరించుకో వచ్చునని అంగీకరించినపుడు విభిన్నదేశాలమధ్య తగాదాలీ విధానంప్రకారం పరిష్కరించుకోడాని కెందుకు సాధ్యంకాకూడదు. "నైతికవిజయమే నిజమైన విజయము" అని అశోకచక్రవర్తి తన జయస్తంభంమీద చెక్కించిన ధర్మమాత్రం మనమీ సందర్భంలో జ్ఞాపక ముంచుకోవాలి.

నేడు భారతదేశం ప్రపంచంలో ఎందుకూ కొరగాకుండా ఉంది. ఇతర దేశాలు భారతదేశ మనేది ఉన్నదనే గమనించడంలేదు. ఆమెమాట ఎవరి చెవుల్లోకి ఎక్కనే ఎక్కదు. సంపూర్ణ స్వతంత్రం వచ్చేవరకూ ఈ దురవస్థ మనకు తొలగదు. ఈ స్వాతంత్ర్యం సంపాదించడం, మన నాయకులైన గాంధి, నెహ్రూ, యితర కాంగ్రెసు నాయకుల పని మాత్రమే కాదు. మన అందరి ధర్మమూ యియున్నది. మరొక చోట లిన్ యూటాంగ్ ఇలా అన్నాడు "భారతదేశానికి స్వాతంత్ర్యం లేక పోవడానికి కారణం, భారతీయులు స్వాతంత్ర్యాన్ని తగినంత తీవ్రంగా వాంఛించడం లేదు." మన నాయకుల నాయకత్వం క్రింద మనం యింకా స్వరాజ్యం సంపాదించలేక పోతే నాయకుల లోప మేమీకాదు. వారు మహాత్యాగాలు చేసి, సంవత్సరాల తరబడి కృషి చేస్తూనే ఉన్నారు. ఇంగ్లండుమీదనుండి, ప్రపంచాన్నంతనీ వణికించిన నాజీ జర్మనీపై, చర్చిలు నాయకత్వంక్రింద విజయం సంపాదించింది. అయితే చర్చిలు ఏమంత ఘనుడో? మహాత్మాజీ నైతికశక్తి ముందు చర్చిలుచేపోటి. మరి చర్చిలు శక్తికి కారణం ఏమిటి. బ్రిటీషు ప్రజలందరూ ఒకే మనస్సుతో చర్చిలు వెనక ఉండడమే అతని కాశక్తి యిచ్చింది. నిజంగా, మనకు, గాంధిజీ, నెహ్రూలాంటి నిస్సంగులైన నాయకులులభించడం మన అదృష్టం. ఆలాంటి నాయకుల నాయకత్వం క్రింద మనం స్వతంత్రం సంపాదించ లేకపోతే, వారి తప్పులేదు. కనుక మనమందరం ఐకమత్యంతో మననాయకుల అడుగుజాడలలో నడచి స్వాతంత్ర్యం సంపాదించాలి. స్వాతంత్ర్యం లేకపోతే నూతన ప్రపంచ వ్యవస్థ అనేది ఏర్పడినప్పటికి భారతదేశానికి అందులో స్థాన మెంతమాత్రమూ ఉండదు." అని మెహతాగారు ముగించారు.

* * *

ఆంధ్రరాష్ట్రం లేని లోటు

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 19: సుప్రసిద్ధ చైనాదేశ పండితుడు డాక్టరు చెన్ హెచెన్ గారు, సుప్రసిద్ధ పండితులు ఆచార్య రాధాకుముదముఖర్జీగారును నిన్న సాయంకాలము హిందూ సమాజములో, అవసరాల రామారావుగారి అధ్యక్షతన ఉపన్యసించారు.

డాక్టరు చెంగుగారు ఉపన్యసిస్తూ చైనాదేశ ప్రజలపక్షమున భారతదేశ ప్రజలకు స్వాగతమన్నారు. కన్ ఫ్యూషియస్ కాలమునుండి నేటివరకు చైనాదేశచరిత్రను క్లుప్తముగా తెలిపారు. బుద్ధుని కాలమునుండియు చైనా భారతదేశముల మధ్య సోదరభావము ఏర్పడినదనియు ఈ రెండు దేశముల మైత్రి ప్రపంచశాంతికి అత్యంత అవసరమనియు డాక్టరు చెంగుగారు చెప్పారు. జపాను దాడిని ఎదుర్కొనుటలో చైనా విద్యార్థులు చేసినసేవను, త్యాగమును కొనియాడుచూ రమణుపిలల విద్యార్థులు ప్రతి పట్టిలోను జాతీయాధ్యయనము లేవదీసినయెడల, అని కడులువారు కనిపని చేయగలుగునట్లు చేసినయెడల, శ్రేయస్సు, చక్రవర్తిత్వ తప్ప తక్కిదుబంధు జాతీయాధ్యయనములో చేరి చైనాదేశ స్వాతంత్ర్యమునకు తోడ్పడినియు చెంగ్ గారు బోధించారు.

డాక్టరు రాధాకుముద్ ముఖర్జీగారు ముచ్చటిస్తూ క్రీస్తుశకము 2000 సంవత్సరముల పూర్వము నుండి భారతదేశ విజ్ఞానము ఎట్లు ప్రపంచములో పాకినదీ విపులముగా తెలిపారు. కత్తిదలన కాక, తన విజ్ఞాన సంపదచే, భారతదేశము పలుకుబడిని యితర దేశములలో ఎట్లు అభివృద్ధి చేసికొనినది తెలుపుచూ అట్టి విజ్ఞాన సంపద 19 వ శతాబ్దము నుండి ఎట్లు క్రమక్రమముగా క్షీణించుచున్నది. వివరించారు.

నూతన రాజ్యాంగ విధానమును గురించి ముచ్చటిస్తూ ప్రత్యేక నియోజకవర్గములు దేశమునకు అనర్థదాయకములనియు, సంయుక్త నియోజకవర్గము లుండవలెననియు అన్నారు. తదితర దేశములలో లాగానే భారతదేశములో కూడ పార్టీ పద్ధతి ప్రజాప్రభుత్వము అమలులో నుండవలెననియు, అధిక సంఖ్యాకులు మాట చెల్లవలెననియు చెబుతూ భాషాప్రయుక్త రాష్ట్రములతో కూడిన భారతదేశ ఫెడరేషను కావలెనన్నారు.

ఆంధ్రరాష్ట్రము ఎంత తొందరగా ఏర్పడిన ఆంగ్లుల కంత లాభమన్నారు. విశాఖపట్టణ ప్రాంతమున ఏర్పడిన ఓడల పరిశ్రమ ఆంగ్లులచేతి నుండి జారిపోయినది. ఆంధ్రరాష్ట్రమే ఉంటే అంగ్లులకే అధికార ముంటే అది సాధ్యమై యుండునా యని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వము పైధన సహాయ్యమునకు ఆధారపడు రాష్ట్రములు పనికి రావన్నారు. బంగాళా దేశ విభజన యింకను ఏదో ధూమమున సాగుచునేయున్నది. బీహారులో, అస్సాములో నున్న బంగాళాజిల్లాలను, వంగదేశములో చేర్చుట ధర్మమని ముఖర్జీగారు తెలిపారు.

భారతదేశ ఆర్థిక కార్యక్రమమును గురించి ముచ్చటిస్తూ భారతదేశము గ్రామాల సంపుటి అన్నారు. భారతదేశ విజ్ఞానమునకు, భారతదేశ ప్రజల అభివృద్ధికి పెద్ద పెద్ద ఫాక్టరీలు ఎంత మాత్రము తోడ్పడవు. నూటికి 95 మంది గ్రామములలో నివసిస్తున్నారు. పట్టణములలో నివసించు కార్మికుల సంఖ్య నానాటికి తగ్గుచున్నది. పెద్ద పెద్ద ఫాక్టరీల నిర్మాణమువలన భారతదేశ ప్రజలకు తిండి, సుఖ్ఖ చేకూరదు. చేతిపరిశ్రమల అభివృద్ధివలననే, గ్రామపరిశ్రమల అభివృద్ధివలననే, గ్రామ పునర్నిర్మాణమువలననే భారతదేశము అభివృద్ధిలోనికి రాగలదని తెలిపారు.

మద్దూరి శివరామ కృష్ణయ్యగారి వందనములతో సభ ముగిసినది.

కాంగ్రెస్ కర్తవ్యం

శ్రీదూరి దేవమణిగారు పెదనడ్లపూడి నుంచి యిలా వ్రాస్తున్నారు:

హరిజనులకు హరిజన సేవక సంఘము చేస్తున్న సేవ అమోఘము. వేలకొలది బాలబాలికలకు, విద్యనేర్పించుట, చేతివృత్తులు నేర్పించుట ఉన్నతమైన పదవులలోకి తీసుకువెళ్లుట ప్రపంచమంతా ఎరిగినవిషయమే. 1937 సం॥ను హరిజన యమ్. యల్. ఎ. లను 20 మందిని ఏవిధముగా పంపితిమో 1946 సం॥ను కూడ మన. యమ్. యల్. ఎలను కాంగ్రెసుపార్టీ తరఫున పంపించిన మన జాతి అభివృద్ధికి తోడ్పడెదరని స్వజాతీయులను హెచ్చరించుచున్నాను. రేపు జరుగబోవు ఆలిండియా వర్కింగు కమిటీలోను, ఎ. ఐ. సి. సి. లోను ఆలిండియా వర్కింగు కమిటీనుండి జిల్లా కాంగ్రెసుకమిటీ వరకును, సెంట్రల్ అసెంబ్లీనుండి పంచాయితీబోర్డునరకును హరిజనుల జనసంఖ్య ననుసరించి స్థానములను నిర్ణయించుచు ఎక్జిక్యూటివు స్థానములలో కూడ జనసంఖ్య ననుసరించిన ఆలిండియా షెడ్యూల్డు జాతుల ఫెడరేషనుకు ఏ విషయములోను కాంగ్రెసును ఆంక్షనచేయకుండుటయే గాక ఫెడరేషను కాంగ్రెసులో లీనమగును. గాన కాంగ్రెసు నాయకులు ఈ విషయములో తన శ్రద్ధతీసుకొని ఈ హరిజనుల కోర్కెలను అంగీకరించవలయునని ప్రార్థించుచున్నాను.

కాంగ్రెస్ సంఘటన

చిత్తూరు, సెప్టెంబరు 16: ఆర్. వి. రామకృష్ణరాజుగారి అధ్యక్షతను జిల్లా కాంగ్రెస్ సంఘసభ ఇటీవల జరిగినది. సంఘ కార్యదర్శి శ్రీ. వరదాచారిగారు మూడు సంవత్సరాలలో జరిగిన విషయాలనుగూర్చి రిపోర్టుచదివారు. పూనా తీర్మానాలను అనుసరించి ఎన్నికలు మొదలయిన విషయాల్లో తన ప్రచారంచేసి కాంగ్రెసు సంస్థకు సర్వతోముఖ విజయం చేకూర్చుటానికి సభ్యులంతా పాటుపడాలని అధ్యక్షు రామకృష్ణ రాజుగారన్నారు. ఆగస్టు తీర్మానాలకు చేయూతనిచ్చి అనేక కష్టాలకు ఓర్చినవారికి ప్రత్యేక సానుభూతిని జెల్లజేసారు. కాంగ్రెసుపై ఉండే నిషేధాలను అన్నింటిని తొలగించాలనీ, రాజకీయ ఖైదీలందరినీ త్వరలో విడుదల చేయాలనీ ప్రభుత్వంవారిని కోరారు. జిల్లా రాజకీయ మహాసభను కార్వేటినగరంలో అక్టోబరు 8 వ వారంలో జరపటానికీ, దానికి అధ్యక్షతవహించ ప్రకాశంగారిని కోరటానికీ తీర్మానించారు.

డి. ఎం. ఎం. స్పెషల్ జవ్వాది వత్తులు
జవ్వాదివత్తులలో శ్రేష్ఠమైనవి (రిజిస్టర్డు)
ఆహ్లాదకరమైనవి - మంచి పరిమళయుతమైనవి
అంటువ్యాధులను రానీయవు
దేవాలయములు, మశీదులు, చర్చీలలోని పూజలకు అవసరమైనవి. పడకగదులలోను, విందులలోను, చావడిలోను భోగకరములైనవి. ఒకసారి వాడిన వీటి గుణము మీకే తెలియును. ఒక శేరు (24 తులా) రు. 12/- పోస్టేజి వేరు.
ట్రేడ్ మార్కు
ఎం. ముద్దన్న అండ్ సన్సు,
సర్ ఫ్యూ మర్సు 158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.
W. P. S. M. M. 1



సేలు డిపో: 158 బి, బ్రాడ్వే, జి. టి., మదరాసు.







జిలెట్ బ్లేడులు

త్వరగాను, సులభముగాను, నున్నగాను, తక్కువ ఖర్చులోనున్ను క్షౌరముచేయును. జిలెట్ క్షౌరపద్ధతికి అది పూర్తివివరణ. మీకు యెల్లప్పుడు జిలెట్ బ్లేడ్లు దొరకడము దుర్లభమైనచో, వాటికోసము ప్రయత్నము చేయుటకు తగినవి-తయారుంపు ఇంకను మిక్కిలిగానే వున్నది.

బ్లూ జిలెట్ బ్లేడ్లు 5 బ్లేడుల ప్యాకెటు ఖరీదు రు 1-0-0
"స్టాండర్డ్" జిలెట్ 12-బ్లేడుల ప్యాకెటు ఖరీదు రు 1-8-0

Gillette



ప్రసిద్ధిచెందిన చిష్టీడెవండ్ ఆయిల్ ఎక్స్పెల్లరులు

భారతదేశమున తరతరాల నుంచి తేలికలకి పనిచేయుచున్నవి.

ఇంజనీర్లు. బిజవాడ.
స్వదేశసంస్థానములతో సహా మద్రాసు రాజధానికి సోల్ ఏజంట్లు

కె యల్. నరసింహారావు అండ్ సన్సు,

ఇండియాలో తయారగు కాలన్నిటిలోకి పురాతనమైనది. శ్రేష్ఠమైనది. మంచి ప్రెస్‌కాపీయింగు కిరాతయాపడేయువారు. నలుగు కాపీలకు గ్యారంటీ యివ్వబడును. ప్రాతకు, పొంటెలా కలలకు, ప్రెస్ కాపీయింగుకు, రబ్బరుస్టాంపులకు అన్నిరంగులలో దొరకును.

సోల్ ఏజంట్లు: ది న్యూ స్టార్ అండ్ కంపెని, 73, నారాయణ మొదలి వీధి, మదరాసు.

బియ్యం, పిండి మిల్లు యజమానులారా యెమెరీ వాడుకదారు లందరికి

"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ

"అలిరాక్సు" నష్టము దిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను, వైమానికశాఖచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:

THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.

ఇతర వివరములకు:—

M/s. GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No 42, : : MADRAS.

Vitamin'zed Vim.

మీ శరీరమునకు స్వభావసిద్ధమైన మనోహర సౌకుమార్యమును సమకూర్చును. సౌందర్యమునకు అమూల్యమైన దోహదము. మొటిమలను పోగొట్టును.

ప్రతిచోటను పెద్దదుకాణము లన్నిటిలో దొరకును.

VITAMIN LABS. (INDIA), CAWNPORE.

మహామ్బ్స్ పిల్సు

అనలైన దాంపత్యసౌఖ్యమునకు

హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒకపెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్బ్స్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామ్బ్స్ సైటో పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, వైనాబజారురోడ్డు, మద్రాసు

వజ్రములు
మరజమల్సు
313, ఎస్ప్లనేడ్ మద్రాసు.

మదరాసు – ఒరిస్సా సరిహద్దు తగవు

సర్ బి. ఎన్ రావుగారి విచారణ

అక్టోబరు 6 వ తేదీకి వాయిదా

మదరాసు, సెప్టెంబరు 21: సర్ బి. ఎన్. రావుగారు, మదరాసు - ఒరిస్సా సరిహద్దు వివాదం గూర్చి విచారణ తిరిగి నేడుదయం 12 గం॥ ప్రారంభించిరి. తొలుత పొల్ల తమపద్దనున్న మ్యాపులు డాక్యుమెంటులనుండి ఆధారములు చూపుచు, 1871 సం॥న జరిగిన సర్వే ప్రకారం 21 23 మ్యాపులలో జమునవరం మాడుగోలు జమీందారుల సరిహద్దు పసిగట్టునివిధం సూచింపబడినదనియు కాని అవన్నియు, దుడుగూడా ప్రాంతాల వివాదంరాకముందు తయారయినవనియు సర్ రావుగారు తెలిపిరి. 1989 లో గోడ్సు మ్యాపు 6 వ ఎడిషను తయారయింది. అందులో మాత్రం జలపాతం మదరాసు రాష్ట్రంలోనే యున్నట్లు సూచింపబడెను. ఈ విరుద్ధమునకు సమాధానం చెప్పుతూ సర్వేయరు జనరలు అది రాష్ట్రసరిహద్దు నిర్ణయానికి ఆధారంగా తీసుకోరాదనియు 1 అం=50 మైళ్లుకొలతతో గీయబడినదనియు చెప్పియుండిరి. రాష్ట్రం ఏర్పడిన తరువాత 1939 లో తయారయిన జె 6, 7 మ్యాపులందుగూడ నదియే సరిహద్దుగా సూచింపబడింది. విశాఖజిల్లా టూరింగు మ్యాపులోగూడ అట్లేయున్నది. మదరాసు ప్రభుత్వం తరఫున అప్పునాయరుగారు 21-1-35 తేది లేఖలో సరిహద్దు గీటు సరిగా నిర్వచింపబడలేదనియు, స్థానికోద్యోగుల సహాయంతో సరిగానిర్వచించి గీయవలసి యున్నదనియు చెప్పియుండిరి. అదియే మొట్టమొదటి సందేహ ప్రకటన. తరువాత విశాఖజిల్లా కలక్టరుగారుగూడ 1935 జూను 25 తేదీ లేఖలో సరిహద్దు సందేహంగా నున్నందున, విచారణ జరిపించాలని, రెండుసారి సందేహం సూచింపగా, 1935 సెప్టెంబరు 17 న సర్వేయరు జనరలుగారు తమ మ్యాపులలో సూచించిన నదీగర్భం సరిహద్దే సరియైనదని జబాబు చెప్పిరి. కనుక 1932 లో బ్రాకనుగారు నిర్ణయించిన యీ సరిహద్దు నేటితగవురాకముందే సందేహింపబడి యుండెను. కాని ఆ మ్యాపులే పార్లమెంటుకి పంపబడెను. ఓడెసెలు కమిటీవారి శిఫార్సులు దానిపైనే ఆధారపడియుండెను. కొన్నిమ్యాపులలో సరిహద్దుగీటు నదికి ఎడమవైపున, కొన్నింట కుడివైపున గీయబడినది. కాని అది అంతసరకు చేయదగ్గదికాదు, మ్యాపులు 1-16 మైళ్లు కొలతతోనున్నవి గనుక మదరాసు స్పెషలు ఆఫీసరు నివేదికయందు కూడ రెండుమూడు పొరబాటులున్నవి. "జయపురం-మాడ్గోలు సరిహద్దు గీత అస్పష్టంగా నిర్వచింపబడి మాచ్‌ఖండు నదికి పడమరనున్న పీఠభూమియందు మల్కనగిరికి తూర్పునఉన్నది" అని గజిటీరులో నుండగ, పడమర నుండని స్పెషలు ఆఫీసరు నివేదికయందు వ్రాసెను.

కనుక పైచెప్పిన ఆధారము లన్నిటిని ననుసరించి, మాడుగోలు-జయపూరు సంస్థానముల సరిహద్దు, అనగా మదరాసు-ఒరిస్సా సరిహద్దు మాచ్‌ఖండునదీ గర్భమనియే యిప్పటివరకు అభిప్రాయం దృఢపడి యున్నది. అదికాకుండ, నదిదాటి అవతల ఒడ్డున కొంతవరకు తమదేయని మదరాసు ప్రభుత్వంవా రంటున్నారు గనుక, వారు ప్రస్తుతం దావాదారు స్థితిలో నున్నారు. తమ వాదము రుజువు చేసుకొనుటకు ముందు వారు వాదించిన్నే, తనకు సంతృప్తికరంగా నుంటే ఒరిస్సా ప్రతినిధులను జబాబు చెప్పమని కోరెదను, మదరాసు వారి వాదం తృప్తిగాలేకుంటే ఒరిస్సావారి జబాబు కోరనే కోరను, అని సర్ బి. ఎన్. రావుగా రనిరి.

రాజమ్మరు (మదరాసు అడ్వకేటు జనరలు) 1919 లో అచ్చయిన వేరొక మ్యాపులో సరిహద్దునది కాక వేరువిధంగా సూచింపబడినదనియు, తమ వాదమంతయు ఎస్టేటు గ్రామాల రికార్డులు నాధారము చేసుకొనియున్నదనియు చెప్పిరి.

డి. శ్రీరామశాస్త్రిగారు (విశాఖ అడ్వకేటు)-ఈ విచారణ సరిహద్దు నిర్ణయం స్థిరంగా చేయుటకు నుద్దేశింపబడినది. కనుక, మదరాసు వాదమంతా రికార్డులు రిపోర్టులు యిదివరకే దాఖలు చేయబడినందున, ప్రతివారుల వాదం కూడా విని, మున్ముందు తగవులు రాకుండా అన్యత్రులు నిర్ణయించాలిగాని, ఒక్క మదరాసు వాదమునే విని, తమకు తోచిన నిర్ణయంచేసి, అవతలి పక్షంవారివాదం ఎవరికి తెలియకుండా చేయడం భావ్యం కావని సూచించిరి. గ్రామాలు మాడుగోలు జమీందారికి శిస్తు కట్టుచున్నందున, సజనకోట ముఠా మాడుగోలులో నున్నందున, నదిలో చేపలుపట్టే హక్కు, ఫెర్రీనడిపేహక్కు మదరాసు వారికే గలవు. కావున నది పూర్తిగా మదరాసుదే యని ఎంచవచ్చునని రి.

సర్ రావుగారు:—ఆ అడ్వర్సు పొజిషను హక్కును రుజువుచేయునా?

శాస్త్రిగారు:—పైటిలు స్పష్టంగా లేనందున అడ్వర్సు పొజిషనే హక్కును రుజువు చేయును.

సర్ రావుగారు:—పట్టయిన గ్రామాలు లేని చోట్ల అడవులు లున్నచోట అవతలివైపు అడవు లన్నిమదరాసులోనే యని వాదింతురా?

శాస్త్రిగారు:—ఒక ప్రాంతంలో సరిహద్దు గూర్చి యిపుడు వివాదములు. మొత్తం సరిహద్దు అంతటిని గూర్చి యిపుడు నిర్ణయించ నవసరంలేదు.

సర్ రావుగారు:—ఇంతవరకు ఒరిస్సా ప్రభుత్వంవారు ప్రస్తుతం ప్రబలియున్న అభిప్రాయం తప్పనలేదు. కనుక వారి వాదాన్నాలం నేను కనిన నవసరం లేదు. ఉన్న అభిప్రాయం సరికానివి మీరు (మదరాసు) నాకు రుజువుచేసి, మీవాదములో సబబున్నదని నేను సంతృప్తి చెందు నపుడే, వారి జవాబు కోరెదను.

డి. శ్రీశాస్త్రిగారు:—మేము రుజువు చేయలేమని కోంతి. అపుడేమనుము?

సి. గోవిందన్నాయరు:—నదియే సరిహద్దనకొని ప్రాజక్టు కొరకు నగం ఎంచుకొనే పంచుకొనే పద్ధతిలో నిర్వహించబడును.

సర్ రావుగారు తమ పద్దనున్న రిఫరెన్సు కాగితాల జాబితాను ఉభయ పార్టీల వారికిచ్చి, తిరిగి విచారణ అక్టోబరు 6 వ తేదీకి వాయిదా వేసిరి.

ఒరిస్సా ప్రత్యేకోద్యోగిని నియమించలేదు

17 వ తేదీ విచారణ నాడు యిది రహస్యంగా జరిగాలని గోవిందన్నాయరుగారు సూచింపగా, అట్టి అవసరం లేదని యు, బహిరంగంగా జరిపినపుడే, అపార్థాలకు అనవసరాందోళనకు తావుండదనియు, ఒరిస్సాప్రభుత్వం యిందు నిమిత్తమై ప్రత్యేకోద్యోగిని నియమించ లేదనియు, కోరాపుట్టి జిల్లా అడిషనలు కలక్టరుని యీ విషయం విచారించి సెప్టెంబరు 24 తేదీలోగా నివేదికపంప కోరియుంటిమని యు, అది వచ్చి నాక జానిననుసరించి జవాబు చెప్పెదనునియు, ఒరిస్సా అధ్యయిజరు గోవిందన్నాయరు గారికి తెలిపినట్లు తెలియుచున్నది.

ఈ సరిహద్దు వివాదం బయలుదేరినాక ఒరిస్సా సర్వే తూర్పు సర్కిలు డైరెక్టరు నెం. 556/18-65 తేదీ 18-6-45 లేఖలో దీని గూర్చి సూచించియుండెను. దాని గూర్చి మదరాసు ప్రభుత్వానికి అప్పుడు తెలుపలేదనిగూడ సర్ రావుగారు తెలిపిరి.

మదరాసు తరఫున అడ్వకేటు జనరలు రాజయ్యరు, సి. బి. డి. శ్రీరామశాస్త్రి, డి. సోమయాజులు గార్లును, ఒరిస్సాతరఫున అడ్వకేటు జనరలు లింగరాజ పాణిగ్రాహి కార్యదర్శి గోవిందన్నాయరు గారు హాజరయిరి.

రాష్ట్రప్రతినిధుల సభ

మదరాసు, సెప్టెంబరు 22: మాచ్‌ఖండు ప్రాజక్టు విభాగంగూర్చి ఒరిస్సా మదరాసు ప్రతినిధులసభ సర్ అస్టిన్‌గారి అధ్యక్షతను నిన్ననగూడ జరిగెను. రెండు ప్రభుత్వాల ఉత్తర ప్రత్యుత్తరాలలోని విషయములగూర్చి విపులముగా చర్చజరిగినది. ప్రతినిధులు తమ అభిప్రాయములను స్పష్టీకరించిరి. సభముగిసెను.

"మనకు బియ్యానికి భయంలేదు"

మద్రాసుప్రభుత్వ అభయం

చెన్నపురి, సెప్టెంబరు 22: చెన్నరాష్ట్రవాసులు బియ్యానికి భయపడ నవసరంలేదనీ ప్రస్తుతపుస్థితి సంతృప్తికరంగానే ఉన్నదనీ పత్రికా ప్రతినిధులసభలో మద్రాసు ప్రభుత్వోద్యోగి ఒకడు ఇవాళ చెప్పాడు.

"మామూలుగా మద్రాసు ఉత్పత్తి 45 లక్షల టన్నులు. కావలసినవి 50 లక్షల టన్నులు. ఆ తేడాను భారతప్రభుత్వం బర్మాబియ్యంనుంచి నింపేది. ఇప్పుడు గోధుమలు, జొన్నలతో వ్యవహారం నడిపిస్తున్నారు. వంగదేశంలోగూడా కరువు వస్తుందనేభయం అనవసరం. అప్పుడప్పుడు సరుకు అక్కడికక్కడికి, ఇక్కడి దక్కడికి మారుస్తూఉంటారు. దాన్నిచూసి మన బియ్యం పోతున్నాదేమని ప్రజ భయపడ నవసరంలేదు. మద్రాసులోగూడా పచ్చి బియ్యం ఇప్పుడు దొరకక పోవడమనేది లేదు. చెన్నరాష్ట్రం తరుగురాష్ట్రంకనుక ఈ రాష్ట్రంనుంచి బయటకు ఒక్కగింజ పోనివ్వం."

యుద్ధఖైదీలు

మదరాసు, సెప్టెంబరు 21: "హైలండు బ్రిగేడు" అను నాపట్టె నిన్న సాయంకాలము వెయ్యి మందికి పైగా జపాను ఖయిదుల నుండి విడుదలయిన సైనికులు వచ్చిరి. వారిలో 17 గురు బ్రిటిషు ఆఫీసర్లు, 17 వి. సి. ఓ. లు, బ్రిటిషు సైనికులు, 985 ఇండియను సైనికులు గలరు.

"1943 జులయి 23 వ తేదీన సుభాసు చంద్రబోసుగారు సింగపూరులో తమ ఖయిదు శిబిరానికి వచ్చి హిందూస్తానీలో ఉపన్యసించి, ఇండియను సేనలు ఆర్మీలో చేరి బ్రిటిషువారితో యుద్ధం చేయమని ప్రోత్సహించెనని, తమలో ఎవ్వరు చేరలేదని, ఒక వి. సి. ఓ. చెప్పెను. బోసు సైన్యములో చేరనందుకు ఖయిదులో తమను చాల హింసించిరని తెలిపిరి.

సీతానగరకీర్తి

మ॰ అన్నపూర్ణయ్యగారి కాంగ్రెసు ప్రబోధము

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 20: మద్దూరి అన్నపూర్ణయ్య, కొత్త రాంబాబు మున్నగువారు మొన్న ఉదయం ౧ంచి పై బయలుదేరి మధ్యాహ్నం ఒంటిగంటకు సీతానగరమురేవుజేరినారు. అచ్చట నంద్రుగోట్ల హనుమంతరావు, వోరేటి నరసింహం ప్రభృతుల స్వాగతం అందుకొని శ్రీ॥ శ్రీ॥ డాక్టరు బ్రహ్మాజోస్యుల సుబ్రహ్మణ్యంగారి గౌతమీ సత్యాగ్రహ ఆశ్రమమునకు వెళ్లినారు. అచ్చట ఆశ్రమవాసులు అన్నపూర్ణయ్య గారికి స్వాగత మొసంగి, వారి గౌరవార్థము విందుచేశారు.

మధ్యాహ్నము 4 గంటలకు అన్నపూర్ణయ్యగారిని గ్రామములో ఊరేగించారు. ఊరేగింపు ఉత్సవములో కాంగ్రెసు వీరన్న పాలెంగంటి సూర్యారావు, పల్లెడి సత్యనారాయణ, చిరవూరి మానవరావుగార్లు, తదితర పెద్దలు, యువకులు, వెయ్యిమందికి పైగా పాల్గొన్నారు.

పిఠాపురం పాలెంగంటి సూర్యారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. సీతానగరము గ్రామకాంగ్రెసు పక్షమున కొల్లేపర అరవాలుగారు అన్నపూర్ణయ్యగారికి స్వాగతపత్రమును సమర్పించారు. నంద్రుగుట్ల హనుమంతరావు, కొత్త రాంబాబుగార్లు అన్నపూర్ణయ్యగారి సేవలను యాచించారు. సీతానగర ప్రజలపక్షమున రు. 150 వారికి సమర్పించారు.

స్వాగతమునకు, సన్మానమునకు ప్రత్యుత్తర మిచ్చుచు అన్నపూర్ణయ్యగారు దిగంగత దేశభక్తులు గుత్తి సుబ్బరాజు, వప్పమూడి బుల్లి సుబ్బారాయుడుగార్లను స్మరించి వారు మనతాలూకాకు, కాంగ్రెసుకు చేసినసేవ అఖండమన్నారు. ఉపన్యాసక్రమంలో ఇలా చెప్పారు:

"సీతానగరము అన్నివిధముల పవిత్రమగు ప్రదేశము. శ్రీ॥ శ్రీ॥ డాక్టరు సుబ్రహ్మణ్యముగారి రచటనుండియే తమ కార్యకలాపమునంతను దిగ్విజయముగా నడిపారు. అట్టి సీతానగరమును మా మహాభాగ్యము. నాకు కలిగినందులకు నే నెంతయు గర్వపడుచున్నాను.

"1942 ఆగస్టు తీర్మానము పవిత్రమగు తీర్మానము. దానిని అనుసరించుటే మన ధర్మము. అది కాంగ్రెసు మహాజనసభ దేశస్థుల కష్టాలు తెలుసుకొన్నప్పుడు తాము పొందిన కష్టాలు స్వప్నాలన్నారు. అగస్టు తీర్మానమే గాంధీమహాత్ముడు తెవబేశారికి ప్రసాదించినకంతకూ ఇచ్చిన దివ్యసందేశం అన్నారు. దేశానికిమాత్రమే కాక ప్రపంచం అంతటికీ దివ్యసందేశం ఇచ్చిన నాయకుడు ఒక గాంధీజీ అనీ, స్వాతంత్ర్యం కోసం బారాజీ సంస్థ ఒక కాంగ్రెసు అని దేశస్వాతంత్ర్యాన్ని దేశీయ పతాకం కిందనే సాధించాలనీ అన్నపూర్ణయ్యగారు చెప్పారు. శ్రీ॥ శ్రీ॥ కందుల వీరభద్రస్వామిగారి మరణానికి దుఃఖిస్తూ తీర్మానించారు.

మదరాసు ఇంఫ్లుయెంజా కంట్రోలు

సవరణ

మదరాసు ఇంఫ్లుయెంజా కంట్రోలు ఉత్తరువు (1941) నందు 8-వ క్లాజుకి (2) నబు క్లాజు క్రొత్తగ చేర్చబడినది. దీని ప్రకారం రెంటు కంట్రోలరు తీర్పుచెప్పిన మీదట రాష్ట్రప్రభుత్వంవారు ఏ కేసులోనైన రికార్డులు తెప్పించి, ఉచితమని తోచినట్లు ఉత్తరువు చేయవచ్చును. దానిపై కోర్టులో అపీలుచేయ వీలుండదు.

కాంగ్రెసు శుద్ధి

పోయిన కాంగ్రెసు ఎన్నికలలో తగని వారనేకులు కాంగ్రెసు టికెట్టు మీద ప్రజాసంస్థలలోకి వచ్చారని జ్ఞాపకం చేస్తూ మద్రాసులోని వర్తకులు శ్రీ పి. వి. రామారావు నుప్పగారు నాయకులు యీసారి జాగ్రత్తగా లేకపోతే మళ్ళీ అలాగే కావచ్చునని భయపడుతూ కాంగ్రెసు కళ్మలాన్ని శుద్ధిచేసి వేయడానికి దక్షిణాదిని సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి పెద్ద నాయకుడు లేడే అని తాము చేసిన ప్రకటనలో విచారం తెలుపుచున్నారు.

రు. 2000 బహుమతి

డిలక్సు హెయిర్‌ఆయిల్ నెం. 501 వెంద్రకలకు ప్రకృతిసిద్ధమైన విటమిన్ ఆహారము దీనిలో అబ్బలేల, పొట్టివెంద్రుకలు, మెడకు బట్టహీనత, తలనొప్పి, నిద్రలేమి మున్నగువాటికి సరివచ్చు గుణమున్నది. వెంద్రుకలను కుదుళ్లనుండి నల్లపరచును. బుడ్డి ఖరీదు రు 3/- 3 బుడ్డి (పూర్తిమోతాదు)కు పోస్టేజి పుచితం. తృప్తిచెందిన కాతాదారులనుండి అయాచితముగ పెక్కు యోగ్యతాపత్రములు వచ్చియున్నవి. యోగ్యతాపత్రములు నిజమైనవికావని రుజువుపరచువారికి రు 2,000/-లు బహుమతి యివ్వబడును. అట్టి స్వముకాకుండ నేడే ఆర్డరుచేయుడు. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను. C (2-29)

IMPERIAL CHAMBER OF SCIENCE,
P. A. P. B. 61, LAHORE.

ఈ విధంగా వేళ్లపుపాటుగాని గొంతుక తరిఫీదైన మార్గములో విసుగుగా సాగిపోతూన్నది. చక్కని వేళ్ళతో మానవ సహజమైన దుర్బలత్వముతో అవలీలగా సాధన చేసికొని, తన సరకులను హెచ్చిడి, మైదరవించుచూ పేరములు నాహ్వానించుచూ, ఒకసారి ఇక్కడ, మరొకసారి అక్కడ పైకి, పైకి, ఇంకా పైకి పెరిగి పోతున్నది ధర. అఖరుకి, వేలం పూర్తియగు సరికి చివుక పేరము వాసింది వత్తివ పేరగాను. తమాయించి, ఒక్క నిమిషము "ఇవ్వవలసినదాని కన్న ఎక్కువ ఇచ్చితినా ఏమి?" అనుకొనును. కాని తానివ్వ వలచిన దానికన్న ఎక్కువయే ఇచ్చియున్నాడు చివరకు.

నీవు ఏదైన కొన సమయములందెల్లనీలో నీవివిధముగా తర్కించుకొను చున్నావా? పేటిరోజులలో నీ పేది కొన్నను ఒకవిధమగు వేలములోనే పొల్గొనుచున్నావన్న విషయము నీవు గుర్తింపలేనేమో. సరకులు తక్కువగా సరఫరాయగుచున్నవనియూ, అని కొనువారి సంఖ్య మాత్రము దినదిన ప్రవర్ధమానమగు చున్నదియనియు, అందరకు తెలిసిన విషయమే. ఒక్కొక్క వస్తువు కొనుటకు కొన్ని డజన్ల మందిగాని, కొన్నిపందలమంది కాని, అదుర్దాతో కాచికొని యున్నారేమో. వర్తకులీ యవసరమును గుర్తించి, వేలపు పాటుగాని విధమునే పాటుగూడ మానవ చాపల్యమును సాధింతురు. పెరిగిన ధరలకు కొనవద్దు.

రేపటికై నేడే జాగ్రత్త వహింపుము
చేతనైనంత పొదుపు చేయుము

కాని, నీవు నిలువయుంచిన ధనమును, భద్రమై, నీయందు పాటులోనుండు మార్గములలో పెట్టుబడిగా సుపయోగింపుము. భూములు, ఆస్తులు, ఇండ్లు, తయారు వస్తువులు, నగ నాణ్యములు కొనుట మానుము, నాని ధరలు ప్రస్తుత మువెరిగియున్నవిగాని రానురాను క్షీణించును. నేటి పెట్టుబడి మార్గములలో ప్రశస్తమైనవి—ఇన్‌స్యూరెన్స్, పోఆఫీసేటివ్ సొసైటీలు, సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంటులు, పోస్టు ఆఫీసు సేవింగ్స్ బ్యాంకు ఎకౌంటులు—అన్నిటికన్నా మంచిదిగా సేవింగ్స్ సర్టిఫికేట్లు, ప్రభుత్వము బుకాలు. భారి పొదుపుగనై నేడు భద్రముగా నిలువచేయుము.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా సైనాన్సు డిపార్టుమెంటు వారిచే ప్రచురింపబడినది. AAA 149

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press,
No. 7, ThambuChetty Street, G. T. Madras.